Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శుక్రవారం, అక్టోబర్ 10, 2025 | సంపుటి - 21 | సంచిక 30 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

# బ్రిటన్ ప్రధానికి మోడీ స్వాగతం

### ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు

### భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు

ముంబై : రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ–స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు.




2

# 'స్థానిక' ఎన్నికలకు బ్రేక్

## బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే

## నోటిఫికేషన్‌పైనా స్టే విధిస్తూ ఆదేశాలు

- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి






హైదరాబాద్ : తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మాసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. మిగతా 2లో





## గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే

**57.6 శాతం ఉన్న జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు**

**తమిళనాడు ఘటనలను ఉదాహరించిన ఎజి**



2

## శ్రీలంక నేవీ అదుపులోకి 30 మంది తమిళనాడు మత్స్యకారులు

కొలంబో : అంతర్జాతీయ జల్లాల్లో వేటాడారనే అరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుకున్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. 2లో



2

## స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

**మైండ్ అప్లై చేయని నేతలు: రామ్‌చందర్ రావు**

హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం వాడుకుంటోందని విమర్శించారు.



## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

**బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం**

- మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్

హైదరాబాద్ : రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చున్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. మిగతా 2లో

## రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

**దశలవారీగా పనులు వేగవంతం చేయాలన్న భట్టి**

**మొదటి దశలో రూ.10,986 కోట్లతో నిర్మాణం: కోమటిరెడ్డి**



హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్ల నిర్మాణ ప్రక్రియలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రోడ్ల రూపకల్పనలో ట్రాఫిక్ సర్వేలను పరిగణనలోకి తీసుకోవాలని, రోడ్లు ఎక్కువగా ఉపయోగించే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. 2లో

## రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాట



**రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది**

**బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. మిగతా 2లో

## అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

- స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ
- నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి
- న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ
- పిసిసి చీఫ్ తదితరులతో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల పక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. 2లో

## రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి

- సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి
- క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి
- రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి
- వ్యవసయారంగంపై సమీక్షలో సిఎం చంద్రబాబు



అమరావతి : రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. 2లో



## హైకోర్టులో స్టే రావడం బాధాకరం

- ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాం
- ఉత్తర్వు కాపీలు అందాక తదుపరి కార్యాచరణ: పొన్నం

హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు కాపీ అందిన తరువాత చట్టపరంగా, న్యాయపరంగా భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వం తరుఫున హైకోర్టులో బలమైన వాదనలు వినిపించడం జరిగిందని చెప్పుకొచ్చారు. మిగతా 2లో

# స్థానిక ఎన్నికలకు బ్రేక్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

## బ్రిటన్ ప్రధానికి మోదీ స్వాగతం

జులైలో భారత్–బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌ప్యాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ–స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తాము భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేము భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్–యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.

## రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి

భూసారం పెంపు కోసం ఉపయోగించే పోషకాలలో ఉన్న లోపాలను సవరించి, తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.రైతు సేవా కేంద్రాలను రీ-ఓరియంటేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రైతులకు సేవలందించేలా రైతు సేవా కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ సేవల విషయంలో ఇవి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మంచి పోషక విలువల ద్వారా భూసారం పెంచాలి. ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి. 2026 ఖరీఫ్ సీజన్‌లో సేంద్రియ సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి. ప్రకృతి సేద్యం ద్వారా కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలి. పోషకాల విషయంలో లోపాలను సవరించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, ఉత్పాదకత పెంపు, సేంద్రీయ సాగు ప్రోత్సాహం వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. రైతు సేవా కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు, సాంకేతిక సహాయం అందించే కేంద్రాలుగా మారాలని ఆయన సూచించారు. రీ-ఓరియంటేషన్ ప్రక్రియ ద్వారా ఆ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి, రైతులకు మరింత సులభతరం చేయాలని తెలిపారు. భూసారం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచి పోషక విలువలతో పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలని ఆయన అన్నారు.

## శ్రీలంక నేవీ అదుపులోకి 30 మంది తమిళనాడు మత్స్యకారులు

తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు. ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించడం సరికాదని కేంద్రాన్ని నిలదీశారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో మత్స్యకార నేత అన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం



ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. హ్యామ్ ప్రాజెక్ట్ మొదటి దశకు సంబంధించిన టెండర్లను అతి త్వరలో పిలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణం పారదర్శకంగా, నాణ్యతతో కూడిన విధంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు, శాఖ ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్‌స్టలెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం చేపడతామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మొదటి దశలో రూ.10,986 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు. మొదటి దశ రోడ్ల నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రెండు వరుసల హ్యామ్ రోడ్లు.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం చేస్తామని వివరించారు.

## హైకోర్టులో స్టే రావడం బాధాకరం

ప్రభుత్వం కుల సర్వే నిర్వహించి, డెడికేటెడ్ కమిషన్ వేసి, సబ్ కమిటీ వేశామని గుర్తు చేశారు. అనంతరం కేబినెట్ ఆమోదించి.. శాసనసభలో చట్టం చేసి గవర్నర్‌కి బీసీ బిల్లును పంపడం జరిగిందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరపకపోవడం వల్ల కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రావడం లేదని మంత్రి పొన్నం పేర్కొన్నారు. హైకోర్టు స్టే విధిస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయానికి ఛాంపియన్ కాంగ్రెస్ పార్టీ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు హైకోర్టులో ఎందుకు ఇంప్లీడ్ కాలేదో జవాబు చెప్పాలని పొన్నం నిలదీశారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ నాయక్వతంలో సామాజిక న్యాయంతో ఎన్నికలకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు.

## మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

నామినేషన్‌లు వేసే అభ్యర్థులు కొంత మేర డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. జెడ్పీటీసీ జనరల్ అభ్యర్థి రూ.5000, రిజర్వేషన్ అభ్యర్థి రూ.2,500 డిపాజిట్ చేయాల్సి ఉండగా.. ఎంపీటీసీ నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థి రూ.2,500, రిజర్వేషన్ అభ్యర్థి రూ.1,250 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈనెల 23న పోలింగ్ జరుగనుండగా... నవంబర్ 11న కౌంటింగ్ జరుగనుంది. తొలి విడతలో సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ డివిజన్ పరిధిలోని 15 జెడ్పీటీసీ, 125 ఎంపీటీసీ స్థానాలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో జెడ్పీటీసీ నామినేషన్లను స్వీకరించ నుండగా.. ఎంపీటీసీ స్థానాలకు క్లస్టర్ స్థాయిలో నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో తొలి విడతలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లలోని 12 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు అధికారులు. మెదక్ జిల్లాలో మెదక్ డివిజన్ పరిధిలోని 10 జెడ్పీటీసీ, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది.తెలంగాణలో మొదటి విడత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి విడత నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారులు జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మొదటి విడతలో 292 జడ్పీటీసీ, 2,964 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత నెల 29న రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఎలక్షన్స్ నిర్వహించన్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు– తొలివిడతలో నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9 కాగా, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 15, ఎన్నికల తేదీ– అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు– నవంబర్ 11గా నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి విడత ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి విడతలో 292 జడ్‌పిటిసిలు, 2964 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి రెండు దశల్లో ఎంపిటిసి, జెడ్‌పిటిసి, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసిలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతారు. నవంబర్ 11న ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఓట్ల లెక్కింపు జరుగనుంది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపిటిసి, 565 జెడ్‌పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తారు.

## అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది.పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల పక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల పక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ÷నైల్ చేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల పక్రియ కు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో– ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

గవర్నర్‌కి పంపిన తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని మాట్లాడుతారు తప్ప.. కనీసం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేతలు మైండ్ అప్లై చేశారా.. అని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన బాధ్యత మీది. ఆర్డినెన్సు తెచ్చింది మీరు.. బిల్లు తెచ్చింది మీరు.. కానీ బీజేపీనీ అంటునారని రామ్‌చందర్ మండిపడ్డారు. మీరిచ్చిన హామీని మీరు అమలు చేయకుండా బిజెపిపై విమర్శలు ఎలా చేస్తారని అన్నారు.

## బిఆర్ఎస్, బిజెపిల ద్రోహం

### చట్టం చేకుండా అడ్డుకున్న రెండు పార్టీలు

### మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,అక్టోబర్9 : రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించిండంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎవరు చేయలేని సాహసం చేసిందని వ్యవసాయ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిసి బిల్లును అడ్డుకున్నదే బిజెపి అన్నారు. బిజెపిని నిలదీయమాల్సిన అసవరం ఉందన్నారు. ఇంటింటికి తిరిగి కులగణనం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ – బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలనిఅభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ చిత్తశుద్దితో చట్టం చేసిందన్నారు. అడ్డుకున్నదే బిజెపి అన్నారు.

## గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే

హైదరాబాద్,అక్టోబర్9 : గవర్నర్ బిల్లును పాస్ చేయకుంటే చట్టంగా మారినట్టేనని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి ధర్మాసనం ముందు వాదించారు. ఇందుకు తమిళనాడు ఉదాహరణను ఆయన చూపారు. బీసీ కుల గణనపై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని.. స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని చెప్పారు. ఈ సర్వేపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని.. బీసీ జనభా 57.6 శాతం ఉన్నారంటే ఎవరూ కాదనడం లేదని.. 57.6 శాతం జనాభా ఉన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏజీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని, రాజకీయ వెనుకబాటుతనం ఉందని అసెంబ్లీ గుర్తించి తీర్మానం చేసిందని.. గ్రామీణ, పట్టణ సంస్థల్లో బీసీలకు 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయం తీసుకుందన్నారు. గడువులోగా గవర్నర్ ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని.. తమిళనాడు ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నోటిపై చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందని.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల కోరిక అని.. దాన్ని అసెంబ్లీ ఆమోదించిందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగిందని.. సర్వేలో అన్ని కులాల లెక్కలు తేలాయన్నారు. బీసీ సబ్ కేటగిరిల వారీగా వివరాలు సర్వేలో తేలాయన్నారు. సర్వేలో అగ్రవర్ణాల లెక్కలు బయటకు వచ్చాయన్నారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉంది. ఇది రాష్ట్ర ప్రజల కోరిక. దాన్ని అసెంబ్లీ ఆమోదించింది.శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగింది. సర్వేలో అన్ని కులాల లెక్కలు తెలిశాయి. బీసీల్లోని సబ్ కేటగిరీల వారీగా వివరాలు సర్వేలో తేలాయి. అగ్రవర్ణాల లెక్కలు కూడా బయటకు వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారు. అది తప్పని ఏజీ పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రతులను ధర్మాసనం ముందుంచారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత న్యాయస్థానాల జోక్యం ఉండబోదని వాదించారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.మరో న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ... రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

## రాజకీయ ప్రయోజనాల కోసం పాకులాట

బీసీ రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు. బీసీల రిజర్వేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం డ్రామాలు

### 55 ఏళ్లు అధికారంలో ఉన్నా బిసిలకు మొండిచేయి

### సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపాటు

హైదరాబాద్,అక్టోబర్9 : ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అంటూ ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ నేతలు జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని హితవు పలికారు. కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు తప్పా.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని.. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపాలని.. బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడాలని చెప్పారు. పార్లమెంట్‌లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చాలని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలని.. ద్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుందని.. ఢిల్లీని నిలదీస్తుందన్నారు.

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

### బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదన్న పిసిసి చీఫ్

హైదరాబాద్,అక్టోబర్9 : బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ

- అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం
- నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి
- న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ
- పిసిసి చీఫ్ తదితరులతో సీఎం రేవంత్

**హైదరాబాద్, అక్టోబర్9:** స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల ప్రక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది. పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ ఛీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ ప్రక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ ఛీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ÷నైల్ చేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల ప్రక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో- ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం



తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

- ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- మొదటి విడతలో 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు

**హైదరాబాద్, అక్టోబర్9:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. మొదటి విడత జెడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు రిటర్నింగ్ అధికారులు. నేటి నుంచి ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో రెండు విడతలుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 31 జిల్లాల్లో 58 రెవెన్యూ డివిజన్లు, 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్‌లను స్వీకరించనున్నారు. నామినేషన్‌లు వేసే అభ్యర్థులు కొంత మేర డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. జెడ్పీటీసీ జనరల్ అభ్యర్థి రూ.5000, రిజర్వేషన్ అభ్యర్థి రూ.2,500 డిపాజిట్ చేయాల్సి ఉండగా.. ఎంపీటీసీ నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థి రూ.2,500, రిజర్వేషన్ అభ్యర్థి రూ.1,250 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈనెల 23న పోలింగ్ జరుగనుండగా... నవంబర్ 11న కౌంటింగ్ జరుగనుంది. తొలి విడతలో సిద్ధిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ డివిజన్ పరిధిలోని 15 జెడ్పీటీసీ, 125 ఎంపీటీసీ స్థానాలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో జెడ్పీటీసీ నామినేషన్లను స్వీకరించ నుండగా.. ఎంపీటీసీ స్థానాలకు క్లస్టర్ స్థాయిలో నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో



తొలి విడతలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లలోని 12 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు అధికారులు. మెదక్ జిల్లాలో మెదక్ డివిజన్ పరిధిలోని 10 జెడ్పీటీసీ, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది.తెలంగాణలో మొదటి విడత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి విడత నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారులు జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మొదటి విడతలో 292 జడ్పీటీసీ, 2,964 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత నెల 29న రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఎలక్షన్స్ నిర్వహించన్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు– తొలివిడతలో నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9 కాగా, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 15, ఎన్నికల తేదీ– అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు– నవంబర్ 11గా నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి విడత ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి విడతలో 292 జడ్పిటిసిలు, 2964 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి రెండు దశల్లో ఎంపిటిసి, జెడ్పిటిసి, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపిటిసి, జెడ్పిటిసిలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతారు. నవంబర్ 11న ఎంపిటిసి, జెడ్పిటిసి ఓట్ల లెక్కింపు జరుగనుంది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపిటిసి, 565 జెడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తారు.

# సర్కార్ నడవట్లేదు..సర్కస్ నడుపుతున్నారు

- బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం - మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన - ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్





**హైదరాబాద్, అక్టోబర్9:** రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# లోకేశ్‌ను కలిసిన నంబూరి కుటుంబ సభ్యులు

**టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటామని హామీ**



**అమరావతి, అక్టోబర్9:** తెదేపా కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాల్వాయిగేట్ ఈవీఎం ధ్వంసం ఘటనలో తెదేపా నేత నంబూరి శేషగిరిరావు గట్టిగా పోరాడి అందరికీ స్ఫూర్తిగా నిలిచారని గుర్తుచేశారు. నంబూరి శేషగిరిరావు ఇటీవల గుండెపోటుతో మరణించిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులు గురువారం నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలోని పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో వైకాపా నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంను ధ్వంసం చేస్తుంటే నంబూరి శేషగిరిరావు ఎదురు తిరిగి పోరాడిన విషయం తెలిసిందే. ఇటీవల ఆయన మృతిచెందిన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి నారా లోకేశ్ పిలిపించుకుని మాట్లాడారు. కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కుటుంబ బాధ్యతను వ్యక్తిగతంగా తాను తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు.

# నోటికాడ ముద్ద లాగేసుకున్నారు

**నోటిఫికేషన్ ఇచ్చాక స్టే ఎలా ఇస్తారు**

**సుప్రీం తీర్పును పట్టించుకోని హైకోర్టు**

**రిజర్వేషన్లపై సిఎం రేవంత్ స్పష్టం చేయాలి**

**లేకుంటే తెలంగాణ బంద్‌తో సత్తా చాటుతాం**

**బిజెపి ఎంపి, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య**



**హైదరాబాద్, అక్టోబర్9:** తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించడంపై బిజెపి రాజ్యసభ సభ్యుడు,.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య మండిపడ్డారు. ఈ సందర్భంగా హైకోర్టు వద్ద ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు..బీసీల నోటికాడ ముద్దను ఆపారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తొందరపాటు చర్యలతో అన్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ స్పందన చూశాక బంద్‌కు పిలుపునిస్తామని పేర్కొన్నారు. కొంతమంది బీసీలకు పదవులు వస్తుంటే ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. త్వరలో బీసీల సత్తా ఏంటో చూపిస్తామని ఆర్.కృష్ణయ్య ధీమా వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రంలోగా స్పందించక పోతే తెలంగాణ బంద్‌కు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియను రెండు వారాల పాటు ఆపడమనేది దురదృష్టకరం. ఎందుకంటే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్నికలను ఆపొద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రెండు వారాల పాటు ఎన్నికలను వాయిదా వేయడం తాము తీవ్రంగా పరిగణిస్తున్నాం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 56 శాతం బీసీ ప్రజల హక్కులకు విఘాతం కలిగిస్తుంది. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. నోటికాడి అన్నం ముద్దను లాక్కున్నారు. నిన్నటి నుంచి విచారణ జరిపిన కోర్టు.. మరో రెండు రోజులు సమయం తీసుకుని ఇంకా విస్తృతంగా విచారణ చేపట్టాల్సి ఉండేదన్నారు. ఎందుకు ఆదరబాదరగా స్టే విధించాల్సి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం అని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. ఈరోజు సాయంత్రంలోగా ప్రభుత్వం స్పందన ఏంటో చూస్తాం. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి రాష్టాన్ని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. బీసీల్లో ఏంతో చైతన్యం వచ్చింది.. ఊరురా స్పందన తెలుపుతాం. సీఎం ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. సాయంత్రంలోగా ప్రకటించాలి. లేదంటే పెద్ద ఎత్తున బంద్ నిర్వహిస్తాం. దేశాన్ని కదిలించేలా బంద్ ఉంటుంది. ఏం తమాషాగా ఉందా..? బీసీలంటే అంత చులకనగా ఉందా..? ముఖ్యమంత్రి పదవులు రావు మంత్రి పదవులు రావు.. లేక లేక సర్పంచ్ అవకాశం వస్తే వాటిని కూడా లాగేసుకోవడం సరికాదు. ఈ సమాజంలో బీసీల సత్తా ఏంటో చూపిస్తాం. స్టే విధించడం చాలా దురదృష్టకరం. రేపట్నుంచి రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.

# సంపాదకీయం

## సంక్షామ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు?

సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిదదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్‌లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్‌లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్ఒ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం. ఆ దిశగా ప్రజలంతా సంఘటితంగా ఒత్తిడి తేవాలి. ప్రభుత్వాలు కూడా ఇంకా ఎంతోకాలం మభ్య పెట్టే పనులు మానుకోవాలి. స్కూళ్లను బలోపేతం చేసే యత్నాలు ముమ్మరం చేయాలి. నిధులు కేటాయించాలి. అప్పుడే భావితరం ఆరోగ్యవంతంగా చదువుకుని సమాజంలోకి అడుగపెట్టగలదు.

# ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

◆ ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు ◆ భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు



ముంబై,అక్టోబర్9(ఆర్ఎన్ఎ): రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైలో భారత్-బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తామూ భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్-యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.

## ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందం

ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని ట్రంప్ వెల్లడి

ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, అక్టోబర్9:** గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు. బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ఃసబీపూ) 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగుపడిందని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ప్రకటించారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుంబాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడించింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక ÷ల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు. నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.

## సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్


సుప్రీంలో ఎంట్రీని నిధిస్తూ ప్రకటన విడుదల



**న్యూఢిల్లీ, అక్టోబర్9:** సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

## 20న తిరుమలలో దీపావళి ఆస్థానం

### ఆర్జిత సేవలను రద్దు చేసిన టిటిడి



**తిరుమల, అక్టోబర్9** తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ ఆభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

## వరికోత యంత్రాన్ని ఢీకొన్న బస్సు.... ఒకరు మృతి



**తిమ్మాపూర్, అక్టోబర్ 9 (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి వద్ద జాతీయ రహదారిపై బుధవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మంచిర్యాల నుండి సికింద్రాబాద్ వెళుతున్న సూపర్ లక్షరీ బస్సు ముందు వెళ్తున్న హార్వెస్టర్ ను అతివేగంగా ఢీకొట్టింది.దీంతో హార్వెస్టర్ సహాయకుడు పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలకేంద్రానికి చెందిన గురాల సాగర్(28) అక్కడికక్కడే మరణించగా డ్రైవర్ పెద్దపల్లి జిల్లాకు చెందిన గుండ్రాతి సంతోష్ (32)అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం విన్న ఎల్ఎండి పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని, మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్సులోని ప్రయాణికులకు ఏమీ కాకపోవడంతో ఘటనకు సంబంధించి బస్సు డ్రైవర్ లక్షెట్టి బుచ్చి రాములుపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కదిరె శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలి




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** డ్రగ్స్ నిర్మూలన కోసం సంఘటితంగా పోరాడాలని, సమాజ శ్రేయస్సుకోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషిచేసి మాదకద్రవ్యాల నివారణకు పాటుపడాలని జిల్లా న్యాయమూర్తి స్వప్న రాణి అన్నారు. జిల్లా కేంద్రంలో నశా ముక్త్ భారత్ అభియాన్ అద్వర్యంలో గురువారం అయ్యప్పగుడి చౌరస్తాలో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. యువత మత్తుకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఫ్యాషనుగా మొదలై అలవాటుగా ఆ తర్వాత వ్యసనంగా మారి ప్రాణాలను హరించేస్తుందని హెచ్చరించారు. అనంతరం మత్తు ప్రభావ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి గజ్జి క్రిష్ణ, సీఐ ప్రవీణ్, ఎస్ఐ మల్లేష్, న్యాయవాది ఝాన్సీ, ఎఫ్ఆర్ఓ స్వర్ణలత, నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఉమ, సఖి సీఏ స్వప్న, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ అరుణ, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బీసీ నాయకుడికి ఘన సన్మానం

### - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే సతీమణి చేతులమీదుగా...



**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఇటీవల నియమితులైన ఓదెల మండలం పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామానికి చెందిన కందుల అశోక్ పటేల్ కు ఈ సందర్భంగా సుల్తానాబాద్ లో ఘన సన్మానం జరిగింది. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే ప్రముఖ బీసీ నాయకుడు స్వర్గీయ కీర్తిశేషులు బిరుదు రాజమల్లు సతీమణి బిరుదు సుశీల చేతులమీదుగా గురువారం రోజున ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సుశీల మాట్లాడుతూ... తన భర్త ఎమ్మెల్యే గా ఉన్న కాలంలో బీసీ వాదం అంతగా లేకున్నా కూడా పెద్దపల్లి నియోజకవర్గానికి శాసన సభ్యునిగా ఎన్నికైన తొలి బీసీ సామాజిక వర్గ నేతగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. నేటికి కూడా తన ఆనవాలను ప్రజలు గుర్తు చేసుకుంటు న్నారన్నారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ ఉద్యమాలు ఊపందుకుంటున్న ఈ సమయంలో బిరుదు రాజమల్లు బ్రతికి ఉంటే తిరిగి మరోసారి పెద్దపల్లికి శాసనసభ్యునిగా భారీ మెజారిటీతో గెలిచేవాడని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అశోక్ పటేల్ మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని అన్నారు. తన భర్త ఆశయాలను బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా నాయకులు కొనసాగించాలని త్వరలోనే రాజకీయంగా బీసీలు ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వారసంత పార్కింగ్ సమస్య శాశ్వత పరిష్కారం



**ఎండపల్లి, అక్టోబర్09 (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి పశు వుల వారసంతలో కురిసిన వర్షం వల్ల వివిధ ప్రాంతాల నుండి పశువుల క్రాయావిక్రాయాలకై వస్తున్నా వాహనాలకు ఇబ్బంది కలగకుండా పార్కింగ్ సమస్యపై వారసంత గుత్తదారులు శాశ్వత పరిష్కారం చూపారు. వారసంత గుత్తదారులు సొంత ఖర్చులతో పార్కింగ్ ప్రదేశంలో మట్టితో చదును చేశారు. గ్రామ పంచాయితీ అధీనంలో ఉన్న వరసంతా నిధులు సకాలంలో సమాకుర్చకపోవడంతో గుత్తెదారులే బాధ్యతయుతంగా వ్యవహరించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా నిర్వహణ గ్రామ పంచాయితీ బాధ్యత అయినప్పటికీ సకాలంలో నిధులు అందకపోవడంతో గ్రామ పంచాయతీ అధికారుల ఆదేశాల మేరకు వరసంతా గుత్తదారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

# కాన్షీరామ్ పోరాటాలు చిరస్మరణీయం

# ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** మాన్యశ్రీ కాన్షీరామ్ 19వ వర్ధంతి వేడుకలను పెద్దపల్లిలో మాదిగ శక్తి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద గల కాన్షీరామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సురేందర్ సన్నీ,కల్లెపల్లి రవి మాట్లాడుతూ కాన్షీరామ్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని,ఆయన పోరాటాలు చిరస్మరణీయమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వారసత్వాన్ని అందిపుచ్చుకుని, పీడిత జనులను పాలకులుగా చూడాలన్న అంబేద్కర్ కలను నిజం చేసిన మహాయోధుడు కాన్షీరామ్ అని పేర్కొన్నారు.రామదాసియా చమార్ కులంలో పుట్టి సైంటిస్ట్‌గా ఎదిగి, బహుజన రాజ్యాధికారం కోసం కృషి చేసిన అసమాన వ్యక్తి కాన్షీరామ్ అని ప్రశంసించారు. అనంతరం సహజ కవి, సామాజిక రచయిత డాక్టర్ మంద భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మాన్యశ్రీ కాన్షీరామ్ జయంతిని, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బహుజన రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు అలువాల రాజేందర్, రజక సంఘ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, బహుజన నాయకులు గద్దెల వినయ్ కుమార్, రాజన్న, సాతూరి అనిల్,కల్లెపల్లి అశోక్, కల్లేపల్లి కిషోర్, కల్లెపల్లి నెహ్రూ, వినోద్,పొలం సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంటికి చేరేలా కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు వివరించాలి

### - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ధర్మపురి, అక్టోబర్ 9, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లాలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో ధర్మపురి ఎస్ హెచ్ గార్డెన్ లో గురువారం బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ బాకీ కార్డు" ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు.. ఈ సమావేశంలో "కాంగ్రెస్ బాకీ కార్డు" ఉద్యమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా అమలు చేయడంపై కొప్పుల నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమం ద్వారా బీఆర్ఎస్ నేతలు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుతో నాయకులు ఇంటింటికీ తిరిగి "కాంగ్రెస్ బాకీ కార్డులు" పంచి, ప్రతి వర్గానికి ప్రభుత్వం చేయాల్సిన హామీలు ఏమిటో వివరించాలన్నారు. ప్రజలను, ఎన్నికల సమయంలో ఓట్లు కోరే కాంగ్రెస్ నాయకులను ఈ కార్డులు చూపించి నిలదీయాలని కొప్పుల ప్రజలకు పిలుపు నిచ్చారు. అమలు కాని 420 హామీలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం లో మహిళలకు రూ.2,500 చొప్పున 22 నెలలకు ఒక్కొక్కరికి రూ.55 వేలు, వృద్ధులకు రూ.44వేలు, వికలాంగులకు రూ. 64వేలు, కల్యాణలక్ష్మి పథకం కింద పెండ్లయిన ప్రతి మహిళకు తులం బంగారం కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడినట్టు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సందర్భంగా ప్రజలకు గుర్తుచేశారు. బిఅరెస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై బాకీ కార్డ్ చూపిస్తూ వారికి అవగాహన కల్పించాలని మాజీ మంత్రి కొప్పుల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ, సౌళ్ళ భీమయ్య, అయ్యోరి రాజేష్ ఇందారపు రామన్న, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## విద్యుత్ షాక్‌తో కూలీ రైతు మృతి



**ఎండపల్లి, అక్టోబర్ 09(ది క్రైమ్ న్యూస్ ):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం మారేడుపల్లి గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. బసంత్ నగర్ ఎస్ఐ స్వామికి తెలిపిన వివరాల ప్రకారం... కోట కనకయ్య అనే వ్యక్తి కౌలు చేస్తున్న పొలంకు పందుల బెడద ఉండటంతో పొలం, పత్తి చెను చుట్టూ జే వైర్ తో కరెంట్ పెట్టగా అనుకోకుండా బింగి సతీష్ (35) గురువారం రోజున ఉదయం 7గంటల సమయంలో పత్తికి చెనుకు పిచికారి మందు స్ప్రే చెయ్యానికి వెళ్లిన సతీష్ విద్యుత్ షాక్ కు గురికాగా అక్కడి అక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్వామి వెల్లడించారు.

## భరణి నక్షత్రం సందర్భంగా ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు



**ధర్మపురి, అక్టోబర్ 9, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయంలో గురువారం భరణి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయ అనుభంద దేవాలయం అయిన శ్రీయమధర్మరాజు వారి ఆలయంలో శ్రీ యమధర్మరాజు వారికి పురుషసూక్తం, శ్రీ లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం ఆయుష్యహెూమం తో ప్రత్యేక పూజలు హారతి మంత్రపుష్పం కార్యక్రమములు నిర్వహించడం జరిగిందని ఇఓ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మకర్తల మండలి సభ్యులు, వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ, అర్చకులు నేరెళ్ల వంశీకృష్ణ, వొద్దిపర్తి కళ్యాణ్ కుమార్ అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్, సంపత్ కుమార్, రాజగోపాల్ సిబ్బంది అర్చకులుమరియుఅధికసంఖ్యలో భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ఎంపిక

**రామగిరి, అక్టోబర్ 09(ది క్రైమ్ న్యూస్):-** తెలంగాణ రాష్ట్ర స్థాయి 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ బాక్సింగ్ పోటీలకు మంథని మండలం ఎక్లాస్ పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని నారమళ్ళ రజిత ఎంపికైనట్లు పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 48 కేజీల అమ్మాయిల విభాగంలో రజిత ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగినటు వంటి పోటీలలో బంగారు బహుమతి సాధించి రాష్ట్రస్థాయి పోటీలలో ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 10, 11, 12 తేదీలలో హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో ఆమె అర్హత సాధించిందని పేర్కొన్నారు. విద్యార్థిని నారమళ్ళ రజితను పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతి, పిడి డాక్టర్ దోమటి రవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్ అభినందించారు.



## చెంజర్లలో విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం




**మానకొండూర్, అక్టోబర్ 9(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలో విద్యార్థులను తరలించే వాహనానికి గురువారం పెనుప్రమాదం తప్పింది. కరీంనగర్ పట్టణానికి చెందిన శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాల వ్యాను చెంజర్ల గ్రామంలో అకస్మాత్తుగా స్టీరింగ్ రాడ్ విరగగా ప్రక్కన గమనించి డ్రైవర్ చాకచక్యంతో వాహనాన్ని అదుపులోకి తీసుకోవడంతో పెనుప్రమాదం తప్పింది.వాహనంలో సుమారు 30 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఎటువంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.ఘటనపై యాజమాన్యం నిర్లక్ష్యంగా సమాధానమివ్వడంతో తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పిల్లల భద్రతకు సంబంధించి పాఠశాలల వాహనాలను రవాణా శాఖ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులను కోరుతున్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధి మంత్రి శ్రీధర్ బాబుతోనే సాధ్యం

◆ మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన పట్టణ స్వర్ణకార సంఘం




**రామగిరి,అక్టోబర్ 09(ది క్రైమ్ న్యూస్):-** మంథని నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తోనే సాధ్యమవుతుందని మంథని పట్టణ స్వర్ణకార సంఘం నాయకులు అన్నారు. మంథని స్వర్ణకార సంఘం భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు కేటాయించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మంథని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి గురువారం మంథని అంబేద్కర్ చౌక్ లో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని స్వర్ణకార సంఘం నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఆదుకున్న ఘనత మంత్రి శ్రీధర్ బాబుకే దక్కుతుందన్నారు. మమ్మల్ని గుర్తించి మంథని స్వర్ణకారుల సంఘ భవనానికి నిధులు కేటాయించిన మంత్రి శ్రీధర్ బాబుకు ఎల్లవేళలా మద్దతుగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వంగల తిరుమలేష్, పట్టణ అధ్యక్షులు మోదుపురం విజయ్ కుమార్, జిల్లా నాయకులు పూసాల బాలాజీ, గుండోజు ప్రవీణ్ కుమార్, సిరికొండ నాగన్న, దేవరకొండ నగేష్, స్వర్ణకార సంఘం నాయకులు మూగల సత్యనారాయణ, కందుకూరి రామ్మూర్తి, బోగోజు రమేష్, మూగల ప్రకాష్, గుండోజు భాస్కర్, బెజ్జంకి దిగంబర్, మూగల ప్రకాష్, కొండపర్తి వైకుంఠం,కోమురోజు వేణు, కొండపర్తి దశరథం, నరహరి, కట్ట శ్రీనివాస్, శ్రీరామోజు వీరేశం, గుండోజు శ్రీనివాస్, బొల్లంపల్లి లక్ష్మణ్, సిరికొండ శ్రీనివాస్, కొమురోజు కృష్ణ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వర్ణకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన





**ఎండ పల్లి, అక్టోబర్ 09(ది క్రైమ్ న్యూస్):** బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు రాస్తారోకో నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లిలో రాజీవ్ రహదారిపై బైఠాయించి ఆందోళన చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. దీనితో కరీంనగర్- రాయపట్నం రాజీవ్ రహదారిపై రవాణా స్తంభించింది. రోడ్డు కిరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై ఉమాసాగర్ తన సిబ్బందితో వచ్చి ఆందోళనకారులను రోడ్డుపై నుండి తొలగించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు మధ్య సల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బెస్ట్ అవైలబుల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ...గత 2సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజులు చెల్లించకపోవడంతో తమ పిల్లల భవిష్యత్తు రోడ్డుపై పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు రాకపోవడంతో రాజారాంపల్లిలోని అక్షర ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ పిల్లలను పాఠశాలకు రానివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఫీజులు చెల్లించి, తమ పిల్లల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న స్థానిక ఎంఈఓ విద్యార్థుల తల్లిదండ్రులకు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. అనంతరం అక్షర హైస్కూలు యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థుల జీవితలతో ఆడుకోవద్దని హెచ్చరించారు. దీనితో ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేసేవరకు విద్యార్థులను యధావిధిగా తరగతులకు అనుమతించేలా విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలని అక్షర హైస్కూలు యాజమాన్యాన్ని ఆదేశించారు. కాగా ఇప్పటికి 2సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు సకాలంలో ప్రభుత్వం నుండి అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నిర్వాణ భారంగా మారడంతో అక్షర స్కూల్ యాజమాన్యం ఇక చేసేదేం లేక తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల పట్ల మాకు చిత్తశుద్ధి ఉందని వారి భవిష్యత్తు పట్ల ఆలోచించి 2సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి నిధులు రాకపోయినా నిర్వహణ ఆపలేదని అక్షర స్కూలు యాజమాన్యం వాపోయారు . ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి నిరుపేదలకు అందవలసిన బెస్ట్ అవైలబుల్ స్కూల్ నిధులను మంజూరు చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని పలువురు కోరారు.

# రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

**వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు**

**వ్యవసాయశాఖ డైరెక్టర్‌గామనజీర్ జిలానీ సమూన్**

**ఏపీపీఎస్‌సీ సెక్రటరీగా పి.రవి శుభాష్**

**అమరావతి, అక్టోబర్9:** రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్‌సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ సెక్రటరీ: జేవీ మురళి, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్య ఏపి ఎయిర్ పోర్టు డెవలెప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ జనరల్ అడ్మినిస్ట్రేషన్: కె ఎస్ విశ్వనాథ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: సి విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మేరిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,ర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: నూరుల్ కోమర్,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ : రాహూల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్టేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్టిర్ట్ మెజిస్ట్రేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ : సహదిత్ వెంటక్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీధర్ కొమ్మిశెట్టి (ఐఆర్ఎస్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప÷-లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

# రసాయన ఎరువుల వినియోగం తగ్గించండి

**సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించాలి**

**క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి**

**రైతు సేవా కేంద్రాలను బలోపేతం చేయాలి**

**వ్యవసయారంగంపై సమీక్షలో సిఎం చంద్రబాబు**

**అమరావతి, అక్టోబర్9:** రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ సాగు వైపు రైతులను ప్రోత్సహించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణ పరిరక్షణతోపాటు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన ప్రయోజనాలు రైతులకు వివరించాలని సీఎం సూచించారు. క్షేత్రస్థాయిలో మార్పులు సమర్థవంతంగా అమలు కావాలంటే అక్కడి సిబ్బందికి పూర్తి అవగాహన ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. భూసారం పెంపు కోసం ఉపయోగించే పోషకాలలో ఉన్న లోపాలను సవరించి, తదుపరి ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.రైతు సేవా కేంద్రాలను రీ-ఓరియంటేషన్ చేసేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, అనుబంధ రంగాలపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. రైతులకు సేవలందించేలా రైతు సేవా కేంద్రాలను తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ సేవల విషయంలో ఇవి కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. మంచి పోషక విలువల ద్వారా భూసారం పెంచాలి. ఉత్పాదకత పెంపునకు కృషి చేయాలి. 2026 ఖరీఫ్ సీజన్‌లో సేంద్రియ సాగు చేసేలా రైతుల్లో అవగాహన పెంచాలి. రసాయన ఎరువుల వినియోగం తగ్గించాలి. ప్రకృతి సేద్యం ద్వారా కలిగే ప్రయోజనాలను అన్నదాతలకు వివరించాలి. పోషకాల విషయంలో లోపాలను సవరించి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయ రంగం అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. రైతుల సంక్షేమం, ఉత్పాదకత పెంపు, సేంద్రీయ సాగు ప్రోత్సాహం వంటి అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. రైతు సేవా కేంద్రాలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు రైతులకు అన్ని రకాల ప్రభుత్వ సేవలు, సాంకేతిక సహాయం అందించే కేంద్రాలుగా మారాలని ఆయన సూచించారు. రీ-ఓరియంటేషన్ పక్రియ ద్వారా ఆ కేంద్రాలను పునర్వ్యవస్థీకరించి, రైతులకు మరింత సులభతరం చేయాలని తెలిపారు. భూసారం పెంపు దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మంచి పోషక విలువలతో పంటల ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతుల ఆదాయాన్ని మెరుగుపరచాలని ఆయన అన్నారు.

# బలహీనమైన జీవో తో బీసీలను మోసం చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం

**- బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కాలంటే 9వ షెడ్యూల్లో చేర్చి ప్రొటెక్షన్ కోసం రాజ్యాంగ సవరణ జరగాలి - బి.సి. రిజర్వేషన్లపై హైకోర్టు స్టే సర్కార్ వైఫల్యం స్పష్టం**

**- కామారెడ్డి డిక్లరేషన్ పేరు చెప్పి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్**

**- రాహుల్ గాంధీ మెప్పు కోసం మాత్రమే రిజర్వేషన్ల డ్రామా**

**- నిజాయితీ ఉంటే 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్**

**- బీసీలకు చట్టబద్ధ న్యాయం కల్పించకపోతే కాంగ్రెస్ మనుగడ సవాల్**

**- ప్రతిపక్షంగా పార్లమెంట్‌లో కృషి చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సూచన**



**మర్రిగూడ, అక్టోబర్ 0 9 ( ది క్రైమ్ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రకటించి, చివరికి హైకోర్టు స్టే విధించుకునే పరిస్థితి తీసుకొచ్చి బి.సి. వర్గాలను నవ్వులపాలు చేసినట్లు తెలంగాణ సామాజిక కార్యకర్త సిద్దగోని వెంకటేష్ గౌడ్ ఆరోపించారు. గురువారం మధ్యాహ్నం జరిగిన పలువురి బీసీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జీ.ఓ. నంబర్ 9 పై హైకోర్టు స్టే విధించిందంటే ఆ ఉత్తర్వు తప్పుల తడకగా ఉందని ఇది సాక్ష్యమని పేర్కొన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం, ముఖ్యంగా రాహుల్ గాంధీ మెప్పు కోసం ప్రజలను మోసం చేసినట్లు వ్యాఖ్యానించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కాలంటే 9వ షెడ్యూల్లో చేర్చి ప్రొటెక్షన్ కోసం రాజ్యాంగ సవరణ జరగాలి. జీవో ద్వారా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తే ఎన్నికలు జరగవు.. 2018 గ్రామ పంచాయతీ చట్టం లో కూడా ఎక్కడ పొందుపారుచలేదు సుప్రీంకోర్టులో 50% మించకూడదు అని తీర్పు ఉంది. బీసీలకు 42% రిజర్వేషన్ల జీవో తెచ్చారు. ఇది కోర్టులో నిలబడదు అని రేవంత్ రెడ్డికి తెలుసు. "కామారెడ్డి డిక్లరేషన్‌లో చెప్పినట్లుగా నిజంగా 42% బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ద్వారా 9వ షెడ్యూల్‌లో చేర్చేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడు మాత్రమే చట్టబద్ధత ఏర్పడుతుంది. లేకపోతే ఇది ప్రజల మోసమే అవుతుంది" అని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల సాధనకు కృషి చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సిద్దగోని వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ బంద్‌కు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిలుపు విజయవంతం చేయండి

**- మన బీసీల హక్కులకై పోరాడుతున్న తీన్మార్ మల్లన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీకి మద్దతు తెలపండి - చింతపల్లి తీన్మార్ మల్లన్న టీం కో కన్వీనర్ పందుల సాయికిరణ్ గౌడ్**



**చింతపల్లి, (ది క్రైమ్ న్యూస్): అక్టోబర్ 09:** మొత్తానికి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ల డ్రామా బైటపడింది! తెలంగాణలో భయంతో స్థానిక ఎన్నికలను పెట్టలేక వాయిదా వేయించుకోవడానికే 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశం ముందుకు తెచ్చారన్నది స్పష్టమైంది. ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా ఉండటానికి సీఎం రేవంత్ రెడ్డికి కొంత సమయం దక్కింది. గతంలో రాష్ట్రాలు కులాల వారీగా రిజర్వేషన్లు అడిగితే జైలులో పెట్టాలన్న రేవంత్ రెడ్డి సడన్‌గా బీసీల కోసం పోరాడుతున్నా అంటే పంచతంత్రంలోని "జిత్తులమారి నక్క" కథ గుర్తుకు తెస్తుంది. కానీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయంతో అగ్రకులాలు ఒకవైపు రేవంత్‌పై విమర్శలు గుప్పిస్తుండగా, ఇప్పుడు ఈ కోర్టు డ్రామా చూసి బీసీ వర్గాలు కూడా ఇది అంతా సీఎం రేవంత్ రెడ్డి ఆడిన రాజకీయ నాటకంలోని భాగమేనని అర్థం చేసుకున్నట్టుగా కనిపిస్తోంది. మొత్తం మీద, బీసీ రిజర్వేషన్ల అంశంతో మొదలైన ఈ "మోసం" చివరికి కాంగ్రెస్‌పై ప్రజల్లో వ్యతిరేకతను మరింత పెంచే దిశగా వెళ్లుతోందని సీనియర్ నేతల మధ్య చర్చ నడుస్తోంది. పందుల సాయికిరణ్ తెలిపారు.

# కారు ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి దుర్మరణం



**మానకొండూర్, అక్టోబర్ 9(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం చెంజర్లలో గురువారం సాయంత్రం కారు ఢీకొన్న ఘటనలో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. నిజాయితీగూడెంకు చెందిన శామంతుల శ్రీనివాస్ (41)అనే వ్యక్తి కరీంనగర్ వెళ్ళి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో వరంగల్ వైపు నుండి కరీంనగర్ వెళ్తున్న కారు ముందున్న బస్సును ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న శ్రీనివాస్ ను ఢీకొట్టింది.దీంతో శ్రీనివాస్ వంతెనపై నుండి కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఘటనకు సంబంధించి కారు డ్రైవర్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బి.సంజీవ్ తెలిపారు.

## తెలుగు టైటాన్స్ దుమ్మురేపుతోంది

## టైటాన్స్ చేతిలో హర్యానా స్టీలర్స్ చిత్తు



ప్రో కబడ్డీ లీగ్ సీజన్ 12లో తెలుగు టైటాన్స్ దుమ్మురేపుతోంది. వరుసగా ఐదో విజయాన్ని నమోదు చేసింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 46-29 తేడాతో హర్యానా స్టీలర్స్‌ను చిత్తు చేసింది. ఆల్‌రౌండర్ భరత్ 20 పాయింట్లతో సత్తా చాటగా.. మరో ఆల్‌రౌండర్ కమ్ కెప్టెన్ విజయ్ మాలిక్ 8 పాయింట్స్‌తో రాణించాడు. హర్యానా స్టీలర్స్‌లో మయాంక్ సైనీ(5), జైదీప్(4), వినయ్(4) రాణించారు.ఈ మ్యాచ్ ఆరంభం నుంచి తెలుగు టైటాన్స్ దుమ్మురేపింది. ఫస్టాఫ్‌లో ప్రత్యర్థిని రెండు సార్లు ఆలౌట్ చేసి 26-16తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సెకండాఫ్‌లోనూ తెలుగు టైటాన్స్ అదే జోరును కొనసాగించింది. హర్యానాను మరోసారి ఆలౌట్ చేసింది.ఆఖరి వరకు ఆధిక్యాన్ని కొనసాగించి సునాయస విజయాన్నందుకుంది. ఇప్పటి వరకు 13 మ్యాచ్‌లు ఆడిన తెలుగు టైటాన్స్ 8 విజయాలు సాధించింది. పాయింట్స్ టేబుల్‌లో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఇదే జోరును కొనసాగిస్తే.. తెలుగు టైటాన్స్ ఈజీగా ప్లేఆఫ్స్‌కు అర్హత సాధిస్తోంది. లీగ్ దశలో ప్రతీ జట్టు 18 మ్యాచ్‌లు ఆడనున్నాయి. తెలుగు టైటాన్స్ తమ చివరి ఐదు మ్యాచ్‌ల్లో మూడు గెలిచినా ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకుంటుంది.ఈ సారి ప్లే ఆఫ్స్ సమరం భిన్నంగా ఉండనుంది. గతంలో నాలుగు జట్లు మాత్రమే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించేవి. కానీ ఈసారి 8 జట్లు ప్లే ఆఫ్స్ చేరనున్నాయి. మొత్తం 12 జట్లతో లీగ్ దశ ముగిసిన తర్వాత టాప్-8లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్స్ చేరుతాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా క్వాలిఫయర్-1 ఆడుతాయి. ఇందులో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్ చేరుతుంది. ఓడిన జట్టుకు క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం లభిస్తోంది.ఐదు, 8వ స్థానం సాధించిన జట్ల మధ్య, 6వ, 7వ స్థానంలో నిలిచి నిలిచిన జట్ల మధ్య ప్లే ఇన్ మ్యాచ్‌లు ఆడిస్తారు. ఈ రెండు మ్యాచ్‌ల్లో విజేతలు ఎలిమినేటర్-1 ఆడుతాయి. ఎలిమినేటర్ 1 విజేత ఎలిమినేటర్-2 అర్హత సాధిస్తాయి. 3, 4 స్థానాల్లో నిలిచిన జట్లు మినీ క్వాలిఫయర్‌లో ఆడుతాయి. విజేత ఎలిమినేటర్‌కు అర్హత సాధిస్తుంది. ఓడిన జట్టు ఎలిమినేటర్ -2 ఆడుతుంది. ఎలిమినేటర్-2 విజేత ఎలిమినేటర్ 3కి వస్తుంది. ఎలిమినేటర్ 3 విజేత క్వాలిఫయర్-2 ఆడుతుంది. క్వాలిఫయర్-2 విజేత ఫైనల్‌కు చేరుతుంది.మరో మ్యాచ్‌లో పుణేరి పల్టాన్ 37-27 తేడాతో యు ముంబాను ఓడించింది. పుణేరి పల్టాన్ తరఫున ఆదిత్య షిండే(14), అస్లామ్(5) సత్తా చాటగా.. యుముంబా తరఫున సందీప్(7) ఒక్కడే రాణించాడు.

## ఆసీస్ చేతిలో పాకిస్థాన్ చిత్తు

## హ్యాట్రిక్ ఓటమిని చవిచూసిన పాక్



మహిళల వన్డే ప్రపంచ కప్?లో భాగంగా కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్?లో ఆస్ట్రేలియా చేతిలో పాకిస్థాన్ ఓటమి పాలైంది. తద్వారా హ్యాట్రిక్ ఓటమిని చవిచూసింది. బుధవారం జరిగిన మ్యాచ్‌లో పాక్‌ను ఆస్ట్రేలియా 107 పరుగుల తేడాతో చిత్తు చిత్తుగా ఓడించింది.అయితే ఆసీస్ జట్టులో బెత్ మూనీ (109బీ 114 బంతుల్లో 11 ఫోర్లు), అలానా కింగ్ (51లిబీ 49 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు) రాణించడంతో ఆ టీమ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో పాకిస్థాన్? 36.3 ఓవర్లలోనే 114 పరుగులకు కుప్పకూలింది. ఆ జట్టు ఏ దశలో కూడా పెద్దగా పోరాడినట్లు కనిపడలేదు. దీంతో ఓటమి చవి చూసింది.పాకిస్థాన్ జట్టులో సిద్రా అమీన్ (35) టాప్ స్కోరర్?గా నిలిచింది. రమీన్ షమీమ్ (15), ఫాతిమా సనా (11), నష్రా సంధు (11) పరుగులు చేశారు. సదాఫ్ షామాస్ (5), మునీబా అలీ (3), సిద్రా నవాజ్ (5), నటాలియా (1), ఈమాన్ ఫాతిమా (0) నిరాశపరించారు. అయితే కిమ్ గార్త్ (3/14), మేగాన్ షట్ (2/25), అనాబెల్ సదర్లాండ్ (2/15) పాక్?కు గట్టి దెబ్బేశారు. ఆష్లీన్ గార్డ్‌నర్, జార్జియా, అలానా ఒక్కో వికెట్ తీశారు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా, ఆరంభంలో వికెట్లు కోల్పోయి తక్కువ స్కోరుకే ఆలౌటయ్యేలా కనిపించింది. ఓపెనర్లు అలీస్సా హిలీ (20), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (10) పరుగులు చేయడంతో 30/0తో నిలిచిన ఆసీస్ చూస్తుండగానే టపాటపా వికెట్లను చేజార్చుకుంది. నాలుగు బంతుల వ్యవధిలో ఓపెనర్లు వెనుదిరిగారు. తర్వాత వచ్చిన ఎల్లీస్ పెర్రీ (5), అనాబెల్ సదర్లాండ్ (1), ఆష్లీన్ గార్డ్‌నర్ (1), తాహిలా మెక్‌గ్రాత్ (5), జార్జియా వేర్‌హామ్ (0) విఫలమయ్యారు.దీంతో ఆసీస్ 76 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో కిమ్ గార్త్ (11) కొద్దిసేపు క్రీజులో నిలిచింది. దీంతో వికెట్ల పతనం ఆగింది. చివరకు గార్త్ జట్టు స్కోరు 115 పరుగుల వద్ద ఎనిమిదో వికెట్‌గా వెనుదిరిగింది. దీంతో ఆసీస్ 150 రన్స్‌లోపే కుప్పకూలేలా కనిపించింది. క్రీజులో నిలదొక్కుకున్న అలానా బౌండరీలతో అలరించింది. మరో ఎండ్‌లో ఉన్న బెత్ మూనీ కూడా నిలకడగా ఆడి సెంచరీ చేయడంతో ఆసీస్ మంచి స్కోరు సాధించింది. డయానా వేసిన ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ఆఖరి బంతికి మూనీ ఔటైంది. పాక్ బౌలర్లలో నష్రా సంధు 3, రమీన్ షమీమ్ 2, సాదియా ఇక్బాల్ 2, ఫాతిమా సనా 2, డయానా బేగ్ ఒక వికెట్ పడగొట్టారు. కానీ పాకిస్థాన్ లక్ష్యచేధనలో ఫెయిల్ అవ్వడంతో ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది.

## చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన

ఫుల్ ఫామ్‌లో ఉన్న భారత మహిళల జట్టు ఓపెనర్ స్మృతి మంధాన రికార్డులతో దూసుకెళ్తోంది. ఇప్పటికే ఏడాదిలో నాలుగు శతకాలతో రికార్డు నెలకొల్పిన ఈ క్రికెట్ క్వీన్.. మరో రికార్డును తన అకౌంట్‌లో వేసుకుంది. ఒకే ఏడాది వన్డేల్లో అత్యధిక పరుగులతో రికార్డు నెలకొల్పింది. సొంత దేశంలో జరుగుతున్న మహిళల వన్డే వరల్డ్ కప్ రెండు మ్యాచుల్లో స్మృతి మంధాన విఫలమైంది. దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో 12 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఈ ఘనత సాధించింది. ఈ క్రమంలో స్మృతి మంధాన ఆస్ట్రేలియా దిగ్గజ ప్లేయర్ బెలిండా క్లార్క్ రికార్డును బద్ధలు కొట్టింది. 1997లో బెలిండా మహిళల అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి డబుల్ సెంచరీ సాధించింది. ఆ ఏడాది మొత్తంగా బెలిండా 16 మ్యాచ్‌లు ఆడింది. 14 ఇన్నింగ్స్‌ల్లో 80.83 సగటు 98.11 స్ట్రైక్‌రేటుతో 970 పరుగులు సాధించింది. ఇందులో మూడు శతకాలు, నాలుగు అర్ధశతకాలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 229 నాటౌట్.స్మృతి మంధాన.. ఈ ఏడాది ఇప్పటి వరకు దక్షిణాఫ్రికాతో మ్యాచ్ కలుపుకుని 17 ఇన్నింగ్స్‌ల్లో 59.93 సగటుతో 113 కంటే ఎక్కువ స్ట్రైక్‌రేటుతో 971లి పరుగులు సాధించింది. ఇందులో నాలుగు శతకాలు, మూడు అర్ధశతకాలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 135.స్మృతి మంధాన.. ఈ ఏడాది ఇప్పటి వరకు దక్షిణాఫ్రికాతో మ్యాచ్ కలుపుకుని 17 ఇన్నింగ్స్‌ల్లో 59.93 సగటుతో 113 కంటే ఎక్కువ స్ట్రైక్‌రేటుతో 971లి పరుగులు సాధించింది. ఇందులో నాలుగు శతకాలు, మూడు అర్ధశతకాలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 135.

# రింకూ సింగ్‌కు బెదిరిపులు.. రూ.5 కోట్లు డిమాండ్



టీమ్ ఇండియా స్టార్ ఆటగాడు రింకూ సింగ్‌కు అండర్ వరల్డ్ నుంచి బెదిరింపులు వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ముంబై క్రైమ్ బ్రాంచ్ ఈ విషయాన్ని వెల్లడించింది. దివంగత ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ కుమారుడు జీషన్ సిద్ధిఖీని బెదిరించిన కేసులో అరెస్టు అయిన నిందితుడు మహ్మద్ దిల్‌షాద్ నౌషాద్ భారత క్రికెటర్ రింకూ సింగ్‌ను కూడా రూ.10 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. సోర్సెస్ ప్రకారం, విచారణలో నిందితుడు రింకూ సింగ్ ఈవెంట్ మేనేజర్‌కు కూడా బెదిరింపు ఇమెయిల్ పంపినట్లు తెలిసింది. రెండు కేసుల్లోనూ నిందితుడు తనను తాను డీ-కంపెనీ సభ్యుడిగా చెప్పుకుంటూ డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించాడు. ముంబై పోలీసులు ఈ కేసులో మొదటిసారిగా విపరీత చర్యగా భావించి బీహార్‌లోని దర్భంగాకు చెందిన 33 ఏళ్ల మహ్మద్ దిల్‌షాద్ నౌషాద్‌ను ట్రినిడాడ్ అండ్ టొబాగో నుంచి ఎక్స్‌ట్రాడిట్ చేశారు. నిందితుడు ఎన్సీపీ ఎమ్మెల్యే జీషన్ సిద్ధిఖీకి డీ-కంపెనీ పేరుతో బెదిరింపు ఇమెయిల్స్ పంపి రూ.10 కోట్లు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.దిల్‌షాద్, వాస్తవానికి బీహార్‌లోని దర్భంగాకు చెందినవాడు, ఇంటర్‌పోల్ ద్వారా జారీ చేసిన లుక్ అవుట్ సర్క్యులర్ ఆధారంగా ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అరెస్టు అయ్యాడు. ఏప్రిల్ 2025లో జీషన్ సిద్ధిఖీ తనకు ఇమెయిల్ ద్వారా చంపేస్తామని బెదిరింపులు వచ్చాయని ఫిర్యాదు చేశారు. ఈ మెయిల్‌లో డబ్బులు ఇవ్వకపోతే తన తండ్రి బాబా సిద్ధిఖీకి జరిగినట్టే జరుగుతుందని రాసి ఉంది. ఈ బెదిరింపు ఇమెయిల్స్ ఏప్రిల్ 19 నుంచి 21, 2025 మధ్య పంపారు. ఈ ఇమెయిల్స్‌లో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి డీ-కంపెనీ పేరును ఉపయోగించడమే కాకుండా, పోలీసుల దర్యాప్తును తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించాడు. బాబా సిద్ధిఖీ హత్యతో లారెన్స్ బిష్ణోయ్‌కి ఎలాంటి సంబంధం లేదని కూడా అతను తన మెయిల్‌లో రాశాడు, దీనివల్ల దర్యాప్తు సంస్థలు కావాలనే దర్యాప్తును తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని అనుమానించాయి. బాంద్రా పోలీసులు ఈ కేసులో గుర్తు తెలియని ఇమెయిల్ పంపిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం క్రైమ్ బ్రాంచ్ యాంటీ ఎక్స్‌టార్షన్ సెల్ సైబర్ సెల్, గూగుల్ అధికారుల సహాయంతో దర్యాప్తు ప్రారంభించింది. బెదిరింపు ఇమెయిల్స్ చిరునామా ట్రినిడాడ్ అండ్ టొబాగోకు చెందినదని దర్యాప్తులో తేలింది. సాంకేతిక విచారణ, నిఘా ద్వారా నిందితుడు మహ్మద్ దిల్‌షాద్‌గా గుర్తించారు. పోలీసులు ఇంటర్‌పోల్ ద్వారా ఆ దేశానికి అనధికారిక అభ్యర్థన పంపి అతనిని అరెస్టు చేయాలని కోరారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ సహాయంతో ముంబై పోలీసులు నిందితుడిని భారతదేశానికి తీసుకురావడంలో విజయం సాధించారు. ముంబైకి చేరుకున్న వెంటనే దిల్‌షాద్ నౌషాద్‌ను ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినల్‌లో అరెస్టు చేశారు. నిందితుడు సైబర్ టెక్నాలజీలో నిపుణుడని, విదేశాల నుంచి బెదిరింపు ఇమెయిల్స్ పంపి భారతదేశ చట్టాన్ని సవాలు చేశాడని పోలీసు అధికారులు తెలిపారు. ఇప్పుడు పోలీసులు అతని వెనుక ఏదైనా వ్యవస్థీకృత నెట్‌వర్క్ లేదా ముఠా పనిచేస్తుందా, ఇది దేశంలోని ప్రముఖులను లక్ష్యంగా చేసుకుంటోందా అని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడికి ఏ ముఠాతోనూ సంబంధం లేదని, ఇలాంటి ఇమెయిల్స్ పంపి అవకాశాన్ని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుడు నేరుగా రింకూ సింగ్‌ను సంప్రదించలేదు, కానీ అతని ఈవెంట్ మేనేజర్‌కు ఇమెయిల్ పంపి బెదిరించి రూ.10 కోట్లు డిమాండ్ చేశాడు. ఇప్పటి వరకు అందుతున్న సమాచారం ప్రకారం, నవీద్ అంతర్జాతీయ క్రికెటర్ రింకూ సింగ్‌ను మొదటిసారిగా ఫిబ్రవరి 5, 2025 ఉదయం 7:57 గంటలకు పంపిన సందేశం ద్వారా రూ.5 కోట్లు డిమాండ్ చేశాడు. "మీరు బాగున్నారని ఆశిస్తున్నాను. నేను మీ పెద్ద అభిమానిని, మీరు జట్టు కోసం ఆడుతున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. రింకూ సర్, మీరు మీ అవిశ్రాంత ప్రయత్నాలను కొనసాగిస్తారని నేను ఆశిస్తున్నాను. ఒక రోజు మీరు మీ కెరీర్ ఉన్నత స్థాయికి చేరుకుంటారు. సర్, నాకు ఒక రిక్వెస్ట్ ఉంది, మీరు నాకు ఆర్థికంగా సహాయం చేయగలిగితే, అల్లా మీకు మరింత ఆశీర్వాదం ఇస్తాడు, ఇన్షా అల్లాహ్." అని రాసాడు. సమాధానం రాకపోవడంతో నవీద్ ఏప్రిల్ 9, 2025 రాత్రి 11:56 గంటలకు మరో మెయిల్ పంపాడు "నాకు రూ. 5 కోట్లు కావాలి. నేను సమయం, స్థలాన్ని చెబుతాను. దయచేసి మీ కన్ఫర్మేషన్ చెప్పండి." అయినా సమాధానం రాకపోవడంతో నవీద్ ఏప్రిల్ 20, 2025 ఉదయం 7:41 గంటలకు ఆంగ్లంలో మూడో మెయిల్ పంపాడు,

# కోహ్లీ, రోహిత్ శర్మకు సరైన గౌరవం ఇవ్వండి


టీమిండియా మేనేజ్‌మెంట్‌కు అశ్విన్ సలహా ఆస్ట్రేలియా పర్యటనకు ముందు టీమిండియా మేనేజ్‌మెంట్‌కు మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక సలహా ఇచ్చాడు. కెరీర్ చివరి దశలో ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు సరైన గౌరవం ఇవ్వాలని సూచించాడు. టెస్ట్, టీ20 ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ, రోహిత్.. వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు.ఈ ఇద్దరూ వన్డే ప్రపంచకప్ 2027 ఆడే లక్ష్యంతో ఉన్నారు. ఆస్ట్రేలియా పర్యటనలోని మూడు వన్డేల సిరీస్‌కు ఈ ఇద్దరూ సీనియర్ ఆటగాళ్లు ఎంపికయ్యారు. అయితే ఈ ఇద్దరూ వన్డే ప్రపంచకప్ వరకు జట్టులో కొనసాగలేరనే సందేహంలో టీమిండియా మేనేజ్‌మెంట్ ఉంది. దాంతో వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తప్పించింది. తద్వారా మెరుగైన ప్రదర్శన చేస్తేనే జట్టులో కొనసాగుతారనే హెచ్చరికను జారీ చేసింది. తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. కోహ్లీ, రోహిత్‌తోనైనా సరిగ్గా వ్యవహరించాలని సూచించాడు. హర్షిత్ రాణా ఎంపికపై కూడా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నాణానికి ఒకవైపు సెలెక్షన్ కమిటీ.. మరోవైపు కోహ్లీ, రోహిత్ ఉన్నారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్‌ను తప్పించినట్లు అర్థమవుతుంది. అయితే ఈ ఇద్దరూ ఆటగాళ్లు కెరీర్ చివరి దశలో ఉన్నారు. ఈ సందర్భంగా నేను చెప్పేది ఒక్కటే. కనీసం ఈ ఇద్దరి విషయంలోనైనా మెరుగైన రీతిలో వ్యవహరించాలి. అభిమానులు కోరుకునేది కూడా ఇదే. మేనేజ్‌మెంట్ మాత్రం వారు త్వరగా వీడ్కోలు చెప్పాలని కోరుకుంటుంది. ఎందుకంటే కొత్త కుర్రాళ్లకు అవకాశం ఇవ్వాలనేది వారి ఉద్దేశం. ఇలాంటప్పుడే సీనియర్లతో సరైన కమ్యూనికేషన్ ఉండాలి. మీరు భారత్ ఏ తరఫున ఆడితేనే వరల్డ్ కప్ జట్టులో చోటు ఇస్తామని సమాచారం ఇవ్వండి. దేశవాళీలోనూ ఆడాలని చెప్పండి.హర్షిత్ రాణా గురించి సోషల్ మీడియాలో బాగానే చర్చే జరుగుతోంది. అతని ఎంపిక గురించి అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే అతన్ని ఎవరూ ట్రోల్ చేయవద్దు. ఆస్ట్రేలియా గడ్డపై బ్యాటింగ్ సామర్థ్యం కలిగిన బౌలర్ కావాలి. హర్షిత్ రాణా బ్యాటింగ్ చేస్తాడా? అని ప్రశ్నించవచ్చు. కానీ అతను బ్యాటింగ్ చేయగలడు. 8వ స్థానంలో పరుగులు చేసే సత్తా అతనికి ఉంది. టీమ్‌మేనేజ్‌మెంట్ కూడా అదే నమ్మకంతో ఉంది. అతని బౌలింగ్‌పై సందేహాలు వ్యక్తం చేయడం సరికాదు. అతను జట్టులో అర్హుడా? కాదా? అనేది మరో విషయం. రాణించగలడా? లేదా? అనేది కూడా ఇప్పుడేం చెప్పలేం. కాబట్టి అతనిపై బ్యాడ్ కామెంట్స్ చేయకూడదు.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలతో టీమ్‌మేనేజ్‌మెంట్ తనతో సరిగ్గా



వ్యవహరించలేదనే విషయాన్ని అశ్విన్ పరోక్షంగా వెల్లడించాడు. ఆస్ట్రేలియా పర్యటన మధ్యలోనే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించి అందర్నీ ఆశ్చర్యపరిచిన విషయం తెలిసిందే. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తీరుకు విసుగు చెందే అశ్విన్ వీడ్కోలు పలికాడనే అభిప్రాయం అప్పట్లో వ్యక్తమైంది. తాజాగా అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ఆ వాదనకు బలం చేకూరుస్తోంది.

# కోహ్లీ, రోహిత్ కొనసాగుతారు.. వారి అనుభవం మాకు కావాలి

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు అయిన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ జట్టులో కొనసాగుతారని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్పష్టం చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027 లక్ష్యంగా వారి సన్నద్ధత కొనసాగుతోందని తెలిపాడు. వారి అనుభవం తమకు అవసరమని తెలిపాడు. వన్డే కెప్టెన్సీ బాధ్యతల నుంచి రోహిత్ శర్మను తొలగించి శుభ్‌మన్ గిల్‌ను నయా సారథిగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే.వన్డే ప్రపంచకప్ 2027ను దృష్టిలో పెట్టుకునే ఈ నిర్ణయం తీసుకున్నామని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తెలిపాడు. దాంతో కోహ్లీ, రోహిత్ వన్డే ప్రపంచకప్ ఆడటంపై సందేహాలు మొదలయ్యాయి. ఆస్ట్రేలియా పర్యటన అనంతరం ఈ ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటిస్తారనే వాదన కూడా తెరపైకి వచ్చింది. గురువారం నుంచి వెస్టిండీస్‌తో రెండో టెస్ట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో శుభ్‌మన్ గిల్ బుధవారం మీడియాతో మాట్లాడాడు.ఈ సందర్భంగా వన్డే సారథ్యంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ శర్మలా ప్రశాంతంగా ఉంటూ.. జట్టులో స్నేహపూర్వకమైన వాతావరణాన్ని సృష్టిస్తానని తెలిపాడు. 'రోహిత్ శర్మ చాలా కూల్‌గా ఉంటాడు. కెప్టెన్‌గా అతను జట్టులో నెలకొల్పిన స్నేహపూర్వక వాతావరణాన్ని సారథిగా నేను కొనసాగిస్తా. చాలా మంది బయటి నుంచి చాలా రకాలుగా మాట్లాడుతుంటారు. రోహిత్, విరాట్ ప్రస్తుతం వన్డేల్లో కొనసాగుతున్నారు. వారిద్దరి భవితవ్యంపై కూడా ఊహాగానాలు వస్తున్నాయి. టీమిండియా కోసం ఎన్నో మ్యాచ్‌లు గెలిపించారు. వీరిద్దరూ అద్భుతమైన నైపుణ్యం కలిగిన క్రికెటర్లు. జట్టుకు వారి అవసరం చాలా ఉంది. వచ్చే వన్డే ప్రపంచ కప్ లక్ష్యంగా వారి సన్నద్ధత జరుగుతోంది. భవిష్యత్తులో ఏం జరుగుతుందో చెప్పలేం. నేను కూడా ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా. అయితే నేనెప్పుడూ వర్తమానంలో ఉండేందుకు ఇష్టపడుతా. అలాగే తంలో సాధించిన విజయాలు పట్టించుకోను. రాబోయే కొన్ని నెలలు మాకు చాలా ముఖ్యం.'అని గిల్ చెప్పుకొచ్చాడు. వెస్టిండీస్‌తో తొలి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలిచిన టీమిండియా.. రెండో టెస్ట్‌లోనూ అదే జోరు కొనసాగించాలనుకుంటుంది. ఈ మ్యాచ్ గెలిచి రెండు టెస్ట్‌ల సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేయాలనే లక్ష్యంతో ఉంది. మరోవైపు రెండో టెస్ట్‌లో టీమిండియా ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతుందని టీమిండియా బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ తెలిపాడు. బుమ్రాకు రెస్ట్ ఇస్తారని ప్రచారం జరగ్గా.. ఈ వార్తలను అతను ఖండించాడు.



# ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తాం

**- రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ - సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై 14న సమావేశం**

**- వ్యర్థాలు కలిసే చోటు పరిశీలించి నిర్ణయం తీసుకుందాం - సమస్యలు పరిష్కరించకుండా దాటవేసే మనిషిని కాదు**

**- అలాంటి పరిస్థితి వస్తే రాజకీయాలు మానేసే వెళతా - ఉప్పాడ మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ హామీ**



**కాకినాడ, అక్టోబర్9:** ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట ఇచ్చారు. ఇప్పటికే ఉప్పాడ- కొణపాక మధ్య తీర రక్షణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉప్పాడలో నిర్వహించిన మత్స్యకారుల బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈ నెల 14న సమావేశం ఉందని గుర్తు చేశారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదని మత్స్యకారులు చెబుతున్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్యసంపద తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదలడం వల్ల మత్స్యసంపద దెబ్బతింటుందని చెబుతున్నారు. ఈ సమస్యను మనమంతా కలసి పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు.

# ఆంక్షలు బేఖాతర్: జగన్ కాన్వాయ్‌లో భారీగా జనం రాక

**- అడుగడుగునా జనంతో మమేకం - స్టీల్ ప్లాంట్ కార్మికులకు భరోసా**





**అనకాపల్లి, అక్టోబర్9:** మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా పర్యటన నేపథ్యంలో జాతీయ రహదారిపై జనం గుమిగూడొద్దని పోలీసులు ఆంక్షలు విధించినా అందుకు విరుద్ధంగా వైకాపా శ్రేణులు భారీగా చేరారు. అయితే, రోడ్డు మార్గంలో వెళ్తున్న జగన్‌ను కలిసేందుకు ప్రజలు, వైకాపా కార్యకర్తలు రోడ్లపైకి చేరుకున్నారు. పోలీసులు విధించిన ఆంక్షలను జగన్ లెక్కచేయకుండా మార్గమధ్యంలో అక్కడక్కడా ఆగుతూ ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల అంబులెన్సులు సైతం వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. విశాఖపట్నంలో జగన్ రోడ్ షో జనసందోహం మధ్య కొనసాగింది. తాడేపల్లిలోని తన నివాసం నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆయన విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి నర్సీపట్నం రోడ్డు మార్గాన బయల్దేరారు.. పోలీసులు షరతుల మధ్య జగన్ టూర్ పై ఉత్కంఠ కొనసాగగా, పోలీసులు నిర్దేశించిన పెందుర్తి., అనకాపల్లి మీదుగా మెడికల్ కాలేజ్ దగ్గరకు చేరుకున్నారు. కాకాని నగర్ దగ్గర వైఎస్ జగన్‌ను వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ కార్మికులు కలిశారు.. ఈ సందర్భంగా తమ సమస్యలపై జగన్‌కు వినతి పత్రం అందజేశారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు.. 10 నిముషాలకు పైగా కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడారు. ఆ తర్వాత రోడ్ షోలో జగన్ ను కలిశారు న్యాయవాదులు.. తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.. అండగా ఉంటానని లాయర్లకు హామీ ఇచ్చారు.. మరోవైపు, వైఎస్ జగన్‌ను కలిసేందుకు బల్క్ డ్రగ్ పార్క్ బాధితులు.. నక్కపల్లి మండలానికి చెందిన 16 గ్రామాల మత్స్యకారులు రాగా.. జి.భీమవరం వద్ద పోలీసులు అడ్డుకున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు.. జగన్‌ను కలిసేందుకు అనుమతి లేదని పోలీసుల అంటుండగా.. కలిసి తీరుతామని పట్టుబట్టారు మత్స్యకారులు. అయితే, వైఎస్ జగన్ రోడ్డు షోకు పెద్ద ఎత్తున తరలివచ్చారు వైసీపీ శ్రేణులు.. ఓవైపు పోలీసులు ఆంక్షలు ఉన్నా.. వాటిని లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో వచ్చి జగన్‌కు స్వాగతం పలికారు.. ఇక, వారికి అభివాదం చేస్తూరోడ్‌లో ముందుకు సాగారు.

# హర్యానాలో పూరన్ ఆత్మహత్య కలకలం

**సూసైడ్ లెటర్ ఆధారంగా దర్యాప్తు**

**డిజిపిని సెలవులో పంపే యోచనలో ప్రభుత్వం**



**న్యూఢిల్లీ, అక్టోబర్9:** సీనియర్ ఐపీఎస్ అధికారి, ఏడీజీపీ వై. పూరన్ కుమార్ ఆత్మహత్య ఉదంతం ప్రస్తుతం హర్యానాలో కలకలం రేపుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవులపై పంపించి ఆయన స్థానంలో తాత్కాలికంగా మరొకరికి ఎంపిక చేసే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తోంది. ఈ ఉదంతంపై తగు చర్యలు తీసుకోవాలన్న ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పూరన్ కుమార్ వద్ద సూసైడ్ నోట్ లభించిన విషయం తెలిసిందే. ఈ నోట్‌లో ఆయన పలు సీనియర్ అధికారులపై ఆరోపణలు చేశారు. దాదాపు 12 మంది పేర్లు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ఇందులో ఓ డీజీపీ ర్యాంకు అధికారి కూడా ఉన్నట్టు సమాచారం. మొత్తం ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులు, ఇద్దరు ఐఏఎస్ అధికారుల పేర్లను పూరన్ కుమార్ తన సూసైడ్ లేఖలో పేర్కొన్నారు. కుల వివక్ష, పాలనపరమైన అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇక తన ఆస్తి మొత్తం భార్యకు చెందాలని కూడా విల్లు రాశారు. ఈ కేసుకు సంబంధించి ఇవన్నీ కీలక ఆధారాలుగా భావిస్తున్నారు. ఇప్పటికే ఫోరెన్సిక్ అధికారులు ఆయన ఇంట్లో పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించారు. ఇక పూరన్ కుమార్ భార్య తన ఫిర్యాదులో పేర్కొన్న రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను కూడా బదిలీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పూరన్ కుమార్ ఆత్మహత్య ఉదంతం ప్రస్తుతం పోలీసు, ఐపీఎస్ సర్కిల్స్‌లో కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రెటరీ సహా సీనియర్ అధికారులకు పూరన్ కుమార్ గతంలో అనేక ఫిర్యాదులు చేసినట్టు తెలుస్తోంది. కుల వివక్ష, ప్రమోషన్లలో అవకతవకలు, శాఖాపరమైన వేధింపులు తదితర విషయాలపై కంప్లెయింట్ చేసినట్టు సమాచారం.

# తప్పులను కప్పిపుచ్చుకునే యత్నం సిఎం రేవంత్‌పై అర్వింద్ ఫైర్

**హైదరాబాద్, అక్టోబర్9:** సిఎం రేవంత్ రెడ్డి బీసీ రాజకీయాలను ఉపయోగించి దద్దమ్మ పాలనను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎంపీ అరవింద్ ధర్మపురి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఒక విధంగా మాటలు చెప్పి, తర్వాత మరో విధంగా ప్రవర్తించడం రేవంత్ రెడ్డికి కొత్త విషయమేమీ కాదు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ తెలంగాణ రాజకీయాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో ఎందుకు సక్రమంగా వ్యవహరించలేదని అరవింద్ ప్రశ్నించారు, కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్‌ను లోపల ఎందుకు ఉంచలేదు, కేటీఆర్‌ను లోపల ఎందుకు ఉంచలేదు, కవిత రాజీనామాను ఎందుకు ఆమోదించకపోతున్నారని ప్రశ్నించారు. హరీష్ పాల వ్యాపారం, సంతోష్ టానిక్ సంబంధిత అంశాలను, అలాగే కల్వకుంట్ల కుటుంబంతో చేసిన ఒప్పందం బయటకు రాకుండా చేయడానికి రేవంత్ బీసీలను రాజకీయ వ్యూహంగా వాడుతున్నారని ఆయన ఆరోపించారు. మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదు. తమిళనాడులో తెచ్చుకున్నప్పుడు కూడా రేవంత్ కు తెలియలేదు. ఇప్పుడు బీసీలను రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఆడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

# బాణసంచా పేలుడుపై దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశాలు



**అమరావతి, అక్టోబర్9**: బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణసంచా పేలుడుపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సమగ్ర దర్యాప్తునకు ఉన్నతస్థాయి కమిటీ నియమిస్తూ సర్కార్ ఆదేశాలిచ్చింది. ఈ మేరకు గురువారం నాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ నేతృత్వంలో దర్యాప్తు కమిటీని నియమించింది. దర్యాప్తు కమిటీ సభ్యుడుగా ఐ.జి. ఆకే రవికృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాయవరంలోని బాణ సంచా తయారీ కేంద్రంలో పేలుడికి కారణాలను అన్వేషించాలని ఆదేశాల్లో వెల్లడించింది. దుర్ఘటనకు బాధ్యులు ఎవరో తేల్చాలని తెలిపింది. ఈ తరహా ఘటనలు జరగకుండా నివారణ చర్యలు సిఫార్సు చేయాలని ఆదేశించింది. వారంలోగా అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది. విచారణ కమిటీకి సహకరించాలని కోనసీమ జిల్లా కలెక్టర్, ఎస్పీకి ప్రభుత్వం ఆదేశించింది.

# మొక్కజొన్న పంటకు మద్దతు ధర ప్రభుత్వమే సేకరించాలని నిర్ణయం



**హైదరాబాద్, అక్టోబర్9:** తెలంగాణలో మొక్కజొన్న రైతులకు శుభవార్త. మొక్కజొన్న పంటను మద్ధతు ధరకు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం రైతుల్లో ఆనందాన్ని నింపింది. మొక్కజొన్న పంట సేకరణ అంశంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. రైతుల సమస్యలను వివరించి, మద్దతు ధరకు కొనుగోళ్లను ప్రారంభించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కూడా కేంద్రం సహకారం లేకుండానే సుమారు 160 కోట్ల వ్యయంతో మొక్కజొన్న, జొన్న పంటలను మద్ధతు ధరకు సేకరించింది. రైతులను నష్టాల నుండి రక్షించేందుకు ఇదే విధానాన్ని ఈసారి కూడా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెసర, మినుము, సోయా చిక్కుడు, కంది, వేరుశనగ వంటి పంటలను సేకరించడంలో కేంద్ర ప్రభుత్వం 25శాతం సీలింగ్ విధించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆ పరిమితిని మించి పంటల సేకరణ కొనసాగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని మరోసారి కోరింది.. కేవలం మద్ధతు ధర ప్రకటించి వదిలేయడం కాకుండా, మొక్కజొన్న, జొన్న పంటల కొనుగోలుకు రాష్ట్రానికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. అలాగే, మిగతా పంటలపై ఉన్న 25 శాతం సీలింగ్‌ను పూర్తిగా ఎత్తివేయాలని కూడా రాష్ట్రం కోరింది. రైతుల ఆదాయాన్ని రక్షించడానికి, పంటలకు న్యాయమైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

# అక్రమంగా తిష్టవేసిన బంగ్లాదేశీయులు 28మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబర్9:** ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత ప్రభుత్వం.. దేశంలోని అక్రమ వలసదారుల ఏరివేత పై ఢిల్లీ పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. నివాసితుల సంక్షేమ సంఘాలను విదేశీ దేశాలకు స్థలాలను నియమించడం లేదా అద్దెకు ఇవ్వడం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. 'అక్రమ బంగ్లాదేశ్ వలసదారుల'పై పెద్ద ఎత్తున దాడిలో భాగంగా మూడు వేర్వేరు జిల్లాల్లో 28 మందిని అరెస్ట్ చేశారు. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా.. ఆగ్నేయ పోలీసు జిల్లాలో ఇద్దరు మైనర్లతో సహా 11 మంది అక్రమ వలసదారులను అదుపులోకి తీసుకున్నారు. రాజధానిలో అక్రమంగా నివసిస్తున్న 13 మంది బంగ్లాదేశ్ జాతీయులను దక్షిణ జిల్లాలో అదుపులోకి తీసుకున్నారు. ఈ రోజు ప్రారంభంలో వాయువ్య జిల్లా నుండి నలుగురు బంగ్లాదేశ్ వలసదారులను అరెస్టు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో దేశంలోని వివిధ నగరాల్లోని అక్రమ వలసదారులను గుర్తించే పనిలో పోలీసులు, ఇతర అధికారులు నిమగ్నమయ్యారు. ఇందులో భాగంగా సౌత్ ఈస్ట్ డిస్టిక్ట్ర్ పోలీసులు 28 మంది అక్రమ బంగ్లాదేశ్ వలసదారులను గుర్తించి అరెస్టు చేసింది. వారు భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించింది. విచారణలో వారంత పశ్చిమ బెంగాల్‌లోని ఖుల్నా సరిహద్దు ద్వారా ఇతర వ్యక్తులతో పాటు భారత దేశంలోకి అక్రమంగా ప్రవేశించారని ఒప్పుకున్నారని తెలిపారు.. మొత్తం 28 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేసి.. ఇప్పుడు తాత్కాలిక నిర్బంధ కేంద్రంలో ఉంచినట్లు అధికారులు తెలిపారు. అలాగే వారిని దేశం నుంచి బహిష్కరించడానికి అవసరమైన చట్టపరమైన లాంఛనాలు జరుగుతున్నాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత.. భారత ప్రభుత్వ ఆదేశాలతో ఇప్పటి వరకు మొత్తం 235 మంది అక్రమ బంగ్లాదేశీయులను బహిష్కరించినట్లు ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు.

# పేదలకు వైద్యం అందకుండా కుట్రలు

**ప్రైవేట్‌కు మెడికల్ కాలేజీల అప్పగింత**

**తమ హయాంలో పేదల కోసం 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు**

**నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ నిర్మాణాల పరిశీలన**

**కూటమి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు**



**అనకాపల్లి, అక్టోబర్9:** పేదలకు వైద్యవిద్యను దూరం చేసే కుట్రలు ప్రభుత్వం చేస్తోందని మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ ఆరోపించారు. తన హయాంలో 17 మెడికల్ కాలేజీలు ప్రారంభిస్తే వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదల కోసం మేం ఆలోచన చేస్తే పెద్దల కోసం చంద్రబాబు ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు. దీంతో పేదలు వైద్యానికి దూరం అవుతారని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై జగన్ ఘాటుగా వ్యాఖ్యానించారు. గురువారం నర్సీపట్నం మెడికల్ కాలేజీని సందర్శించిన ఆయన, ప్రభుత్వం చేపడుతున్న ప్రైవేటీకరణను కుట్రగా వర్ణించారు. పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరంగా మార్చడం ద్వారా వారిని అన్యాయానికి లోనుచేస్తారని జగన్ ఆరోపించారు. తమ పాలనలో ప్రతి జిల్లాకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయబడిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రైవేట్ ఆస్పత్రులు ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడం వల్ల పేదవారికి వైద్యం అందించడం అసాధ్యమవుతుందని, అందుకే ప్రభుత్వ వైద్య కళాశాలలు అందుబాటులోకి తెచ్చినట్లని పేర్కొన్నారు. నర్సీపట్నంలో 52 ఎకరాల్లో మెడికల్ కాలేజీ నిర్మాణం చేపట్టడం, కోవిడ్ సంక్షోభంలో రూ.500 కోట్లు ఖర్చు చేసి, ఈ మెడికల్ కాలేజీ పూర్తయిన తర్వాత 600 బెడ్లతో పేదలకు ఉచిత వైద్యం అందించనున్నట్టు జగన్ అన్నారు. అయితే, ప్రైవేట్ పరంగా మార్చడం వల్ల పేదవారికి వైద్యం ఎలా అందుతుందన్న ప్రశ్నను జగన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలలో ఏడు కాలేజీలు పూర్తయ్యాయని.. అందులో 5 కాలేజీలలో 2023-24 సీట్లతో క్లాసులు ప్రారంభమయ్యాయని ఆయన అన్నారు. విజయనగరం, పాడేరు మెడికల్ కాలేజీల క్లాసులు కూడా మొదలైనట్లు జగన్ పేర్కొన్నారు. ఐతే అమరావతిలో లక్ష ఎకరాల భూమి, రోడ్లు, డ్రైనేజ్, కరెంట్, నీళ్లు కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తున్నా, మెడికల్ కాలేజీలకు 5,000 కోట్లు ఖర్చు చేయలేదని, వాటిని ప్రైవేట్ పరంగా మార్చడం పేదవారికి అన్యాయం చేస్తున్నదని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ ఆధునిక మెడికల్ కాలేజీలు పేదలకు ఉచిత వైద్యం, మెడిసిన్ చదవడానికి అవకాశాలు అందించే దేవాలయాలు, వాటిని ప్రైవేట్ పరంగా మారుస్తూ రాజకీయ లాభాల కోసం వినియోగించడం తట్టుకోలేమని ఆయన అన్నారు. జగన్ వెంట బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, విడుదల రజని తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

**• బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే • నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు • కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం • రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు • నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి**

**హైదరాబాద్, అక్టోబర్9:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరపున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.




# గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే

**- 57.6 శాతం ఉన్న జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు - తమిళనాడు ఘటనలను ఉదాహరించిన ఎజి**

**హైదరాబాద్, అక్టోబర్9:** గవర్నర్ బిల్లును పాస్ చేయకుంటే చట్టంగా మారినట్టేనని అడ్వకేట్ జనర్ సుదర్శన్ రెడ్డి ధర్మాసనం ముందు వాదించారు. ఇందుకు తమిళనాడు ఉదాహరణను ఆయన చూపారు. బీసీ కుల గణనపై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని.. స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని చెప్పారు. ఈ సర్వేపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని.. బీసీ జనభా 57.6 శాతం ఉన్నారంటే ఎవరూ కాదనడం లేదని.. 57.6 శాతం జనాభా ఉన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏజీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని, రాజకీయ వెనుకబాటుతనం ఉందని అసెంబ్లీ గుర్తించి తీర్మానం చేసిందని.. గ్రామీణ, పట్టణ సంస్థల్లో బీసీలకు 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయం తీసుకుందన్నారు. గడువులోగా గవర్నర్ ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని.. తమిళనాడు ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నోటిఫై చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూతప్రాయ ఆమోదం ఉందని.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్టానికి సూతప్రాయ ఆమోదం ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల కోరిక అని.. దాన్ని అసెంబ్లీ ఆమోదించిందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగిందని.. సర్వేలో అన్ని కులాల లెక్కలు తేలాయన్నారు. బీసీ సబ్ కేటగిరిల వారీగా వివరాలు సర్వేలో తేలాయన్నారు. సర్వేలో అగ్రవర్ణాల లెక్కలు బయటకు వచ్చాయన్నారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూతప్రాయ ఆమోదం ఉంది. ఇది రాష్ట్ర ప్రజల కోరిక. దాన్ని అసెంబ్లీ ఆమోదించింది. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగింది. సర్వేలో అన్ని కులాల లెక్కలు తెలిశాయి. బీసీల్లోని సబ్ కేటగిరీల వారీగా వివరాలు సర్వేలో తేలాయి. అగ్రవర్ణాల లెక్కలు కూడా బయటకు వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారు. అది తప్పని ఏజీ పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రతులను ధర్మాసనం ముందుంచారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత న్యాయస్థానాల జోక్యం ఉండబోదని వాదించారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. మరో న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ... రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు. వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# న్యాయవ్యవస్థలో బిసిలు రావాల్సి ఉంది

**- తమవారు లేకపోవడంతోనే అన్యాయం - బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరం - మాజీ ఎంపి విహెచ్, ఆది శ్రీనివాస్‌ల ఆవేదన**

**హైదరాబాద్, అక్టోబర్9:** బీసీ రిజర్వేషన్ల అంశంపై మాజీ ఎంపీ వీ. హనుమంత రావు మాట్లాడుతూ...కోర్టు తీర్పు చాలా బాధ కలిగించిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తమ నోటి దగ్గరి ముద్దను లాక్కున్నారని మండిపడ్డారు. తారిఖ్ పే తారిఖ్ అని కోర్టు మరో తారిఖ్ ఇచ్చిందని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం తరపున చేయాల్సింది చేశామని చెప్పారు. అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే సమయంలో తాము అడ్డుకోలేదని.. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే అడ్డుకుంటారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థలో బీసీలు వచ్చే వరకు తమకు అన్యాయం జరుగుతూనే ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్టకరమని కాంగ్రెస్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 'హైకోర్టు తీర్పుతో చాలా నిరాశ చెందాం. బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసింది. కేంద్రం సహకరించకపోయినా, గవర్నర్ పట్టించుకోకపోయినా, ప్రతిపక్షాలు కలిసి రాకపోయినా సీఎం రేవంత్ రెడ్డి ఒంటరి పోరాటం చేశారు. కులగణనతో పాటు డెడికేటెడ్ కమిషన్ వేసి బీసీల లెక్క తేల్చాము. బీసీల నోటికాడి బువ్వ అందకుండా పోయింది.. అయినా మేం నిరాశ చెందం.. పోరాటం కొనసాగుతుంది. తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడుతాం. బీసీలు ఎవరూ అధైర్యపడొద్దు.. సీఎం రేవంత్ నాయకత్వంలో తప్పనిసరిగా రిజర్వేషన్లు సాధించుకుందాం' అని అన్నారు. హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ సీఎంతో సమావేశం కానున్నారు. స్థానిక ఎన్నికలపై హైకోర్టు స్టే నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. న్యాయనిపుణులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ నిర్వహించనున్నారు. నోటిఫికేషన్ స్టేపై సుప్రీం కోర్టుకు వెళ్లే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. హైకోర్ట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీసీ సంఘాల నేతలు, కార్యకర్తలు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. 'వుయ్ వాంట్ జస్టిస్', 'బీసీ వ్యతిరేకుల్లారా ఖబడ్దార్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు బీసీ రిజర్వేషన్ల అంశంపై హై కోర్టు స్టే విధించిన నేపథ్యంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేయనున్న కాంగ్రెస్ అభ్యర్దులు అయోమయంలో ఉన్నారు. పీసీసీ ఆదేశాలతో పలువురు స్థానిక నేతలు నామినేషన్ దాఖలు చేశారు. హైకోర్టు స్టే ఇవ్వడంతో ఎన్నికలు జరుగుతాయా? లేదా? అన్న ఆందోళనలో ఉన్నారు.



# బిఆర్ఎస్, బిజెపిల ద్రోహం చట్టం చేకుండా అడ్డుకున్న రెండు పార్టీలు

## మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, అక్టోబర్9** రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9తో పాటు స్థానిక ఎన్నికల నోటిఫికేషన్‌పై హైకోర్టు స్టే విధించిందంపై కాంగ్రెస్ నేతలు స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఎవరు చేయలేని సాహసం చేసిందని వ్యవసాయ శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిసి బిల్లును అడ్డుకున్నదే బిజెపి అన్నారు. బిజెపిని నిలదీయమాల్సిన అసవరం ఉందన్నారు. ఇంటింటికి తిరిగి కులగణనం చేసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల రూపొందించామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ - బీజేపీ ఒక్కటై బీసీలకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీలకు న్యాయం జరగాలనిఅభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటై బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ చిత్తశుద్దితో చట్టం చేసిందన్నారు. అడ్డుకున్నదే బిజెపి అన్నారు.



# హైకోర్టు వద్ద బిసి సంఘాల నేతల ఆందోళన

## సిఎం రేవంత్‌కు వ్యతిరేకంగా నినాదాలు

**హైదరాబాద్, అక్టోబర్9:** బిసి రిజర్వేషన్ల జీవోపై హైకోర్టు స్టే విధించడంతో హైకోర్టు ఎదుట బీసీ సంఘాల నాయకులు ఆందోళనకు దిగారు. గేట్ నెం.4 దగ్గర నినాదాలు చేస్తూ.. రోడ్డుపై బైఠాయించారు. సీఎం డౌన్ డౌన్ అంటూ కోర్టు వద్ద బీసీ సంఘాలు నేతలు నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్లే బీసీలకు అన్యాయం జరిగింది అని బీసీ సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు. బీసీలకు పదవులు వస్తుంటే అగ్రకులస్తులు ఓర్వలేకపోతున్నారు అని వారు మండిపడ్డారు. బీసీల నోటి కాడ ముద్దను లాక్కున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రి పదవులు మొత్తం అగ్రవర్ణాలకే. కనీసం ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ పదవులైనా బీసీలకు దక్కొద్దా..? అని ప్రభుత్వాన్ని బీసీ నేతలు నిలదీశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. జీవో అమలును నిలిపివేస్తూ కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ కౌంటర్లపై అభ్యంతరాలకు దాఖలుకు పిటిషనర్లకు 2 వారాల గడువు విధించింది. తదుపరి విచారణను ఆరు వారాలకు కోర్టు వాయిదా వేసింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. బీసీ రిజర్వేషన్లపై రెండు రోజుల పాటు హైకోర్టులో సుధీర్ఘ విచారణ కొనసాగిన సంగతి తెలిసిందే. ఏజీ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర కేబినెట్ బీసీ జనగణన నిర్వహించాలనే నిర్ణయం తీసుకుందని తెలిపారు. సర్వే ప్రకారం రాష్ట్రంలో బీసీల జనాభా 57.6 శాతం ఉందని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఏజీ తెలిపారు. ఈ తీర్మానం సామాజిక న్యాయం దిశగా ముఖ్యమైన అడుగని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి బిల్లుకు ఆమోదం తెలపకపోయినా, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అది చట్టబద్ధమైనదే అని ఏజీ పేర్కొన్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేస్తాం

## సిఎం రేవంత్‌తో చర్చించి తదుపరి కార్యాచరణ మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్య



**హైదరాబాద్, అక్టోబర్9:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్9 అమలుపై హైకోర్టు స్టే విధించిన క్రమంలో తదుపరి కార్యాచరణ చేపడతామని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఉన్నత న్యాయస్థానం నిర్ణయంతో బీసీల నోటి వద్ద ముద్ద లాగేసినట్లయిందని మంత్రి వాకిటి శ్రీహరి వ్యాఖ్యానించారు. బీసీలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరతామన్నారు. కోర్టు తీర్పు కాపీ చూసిన తర్వాత ఎలా ముందుకెళ్లాలో ఆలోచిస్తామని చెప్పారు. హైకోర్టు తీర్పు కాపీ వచ్చాక సీఎం రేవంత్‌రెడ్డితో చర్చిస్తాం. సుప్రీం కోర్టుకు వెళ్లడంపై నిర్ణయం తీసుకుంటాం. కోర్టులో కేసులు వేయించింది భారత రాష్ట్ర సమితే. భాజపాతో కుమ్మక్కై బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంది. హైకోర్టు స్టే ఇవ్వకుండా ఉండేందుకు ఎంతో ప్రయత్నించాం అని వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. స్థానిక ఎన్నికలకు హైకోర్టు స్టే విధించడంపై మంత్రి వాకిటి శ్రీహరి స్పందించారు. బీసీలకు 42 శాతంపై అన్ని పార్టీలు మద్దతు ఇచ్చిన కూడా స్టే విధించడం విచారకరమని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ కొలిక్కి వచ్చిందనుకున్నాం.. కానీ కోర్టు తీర్పు ఊహించలేదని చెప్పారు. ఎక్కడ ఇబ్బంది లేకుండా కులగణన పూర్తి చేసి బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. బీసీల నోటి కాడ కూడు లాగేయడం శోచనీయమని పేర్కొన్నారు. నోటి కాడ ముద్ద ఎవరు లాగేసారో కోర్ట్ తీర్పు కాపీ వచ్చాక చెబుతామని హెచ్చరించారు. 42 శాతం బీసీల రిజర్వేషన్ కు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. బీసీ బిడ్డలు అధైర్య పడాల్సిన అవసరం లేదని. .కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ బిల్లును రెండు సభల్లో పాస్ చేసి గవర్నర్ కు పంపించామని.. గవర్నర్ బిల్లు పాస్ చేయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం డ్రామాలు

## 55 ఏళ్లు అధికారంలో ఉన్నా బిసిలకు మొండిచేయి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపాటు

**హైదరాబాద్, అక్టోబర్9:** ఆరు గ్యారంటీల తరహాలోనే 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిందా? అంటూ ప్రశ్నించారు. చిత్తశుద్ధి ఉంటే మీ కాంగ్రెస్ నేతలు జాతీయ నాయకులతో ఢిల్లీ వేదికగా కొట్లాడాలని హితవు పలికారు. కలిసి వచ్చేందుకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. 22 నెలలుగా బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో కొట్లాడాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. గల్లీలో కొట్లాడుతున్నట్లు డ్రామా క్రియేట్ చేశారు తప్పా.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ సాధించడం పట్ల ఏనాడూ చిత్తశుద్ధి ప్రదర్శించలేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని.. బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా మీ డ్రామాలు ఆపాలని.. బీసీలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే 42శాతం పెంపు విషయమై ఢిల్లీలో కొట్లాడాలని చెప్పారు. పార్లమెంట్‌లో చట్టం చేయించి, షెడ్యూల్ 9లో చేర్చాలని.. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పోరాటంలో అఖిల పక్షాలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. ఢిల్లీ వేదికగా యుద్ధ భేరి మోగించాలని.. ధ్యమ పార్టీగా బీఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుందని.. ఢిల్లీని నిలదీస్తుందన్నారు.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఇది తాగితే

# ఆ సమస్యలన్నీ మటాష్



రోజూ మన డైట్‌లో అల్లం భాగం చేసుకోవడం వల్ల ఎన్నో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అల్లం మీ టీతో పాటు ఆహారం రుచిని పెంచుతుంది. అయితే మీరు ఎప్పుడైనా అల్లం నీళ్లు తాగారా? ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి అల్లం నీరు తాగడం సులభమైన మార్గం. ఆయుర్వేదంలో అల్లం ఔషధ గుణాలకు ప్రసిద్ధి. పురాతన వైద్యంలో అల్లం అనేక వ్యాధులను నయం చేయడానికి ఒక మూలికగా ఉపయోగించారన్న విషయం తెలిసిందే కదా..! అల్లంలో శరీరానికి అవసరమైన విటమిన్ సి, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, కాపర్, మాంగనీస్, క్రోమియం వంటి పోషకాలు ఉన్నాయి. ముఖ్యంగా



ఉదయాన్నే ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగితే అల్లం వల్ల కలిగే ప్రయోజనాలన్నీ శరీరానికి అందుతాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం 1. బరువు తగ్గుతారు ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కొవ్వును వేగంగా కరిగించడంలో సహాయపడుతుంది. మీ శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడానికి ఉపయోగపడుతుంది 2. షుగర్ బాధితులకు ప్రయోజనకరం: ఖాళీ కడుపుతో అల్లం నీరు తాగితే రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. అలాగే, రక్తంలో చక్కెర స్థాయి పెరగకుండా ఉంటుంది. ఇది మధుమేహం వల్ల వచ్చే సమస్యల నుండి బయటపడటానికి సహాయపడుతుంది. 3. చర్మానికి మేలు చేస్తుంది: అల్లం నీరు శరీరంలో పేరుకుపోయిన మురికి, టాక్సిన్స్ ను తొలగించడంలో సహాయపడుతుంది. అలాగే ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. చర్మంపై దద్దుర్లు, మొటిమలు, ముడతలు వంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది మీ రక్తాన్ని సహజంగా శుద్ధి చేయడంలో యూజ్ అవుతుంది 4. ఇన్‌ఫ్లమేటరీ సమస్యలు దూరం : అల్లం శరీరంలోని ఇన్‌ఫ్లమేటరీ సమస్యలను దూరం చేయడంలో సహాయపడుతుంది. అల్లం వాపును కలిగించే సూక్ష్మజీవులు, హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. 5. పొట్టకు మేలు చేస్తుంది: ఖాళీ కడుపుతో అల్లం నీటిని తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. దీని కారణంగా, అజీర్ణం, మలబద్ధకం, ఉబ్బరం, వాంతులు, విరేచనాలు, వికారం వంటి సమస్యలను తొలగించడంలో ఇది చాలా ప్రభావవంతంగా ఉంటుంది. అదనంగా, అల్లం చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీని వల్ల గుండెపోటు, పక్షవాతం వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించి గుండె ఆరోగ్యంగా ఉంచుతుంది.

## ఇదేం చేస్తుందిలే అని చీప్‌గా చూడకండి..

### ఆ సమస్యలకు పవర్‌ఫుల్ వెపన్.. డైలీ జ్యూస్ తాగితే..



ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి జీవనశైలిని అవలంభించాలని.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే.. ఆరోగ్యానికి మేలు చేసే దుంపల్లో బీట్‌రూట్ ఒకటి.. బీట్‌రూట్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. వాస్తవానికి బీట్ రూట్‌ను సలాడ్‌గా తీసుకుంటారు. కొందరు బీట్ రూట్ మామూలుగా తింటే.. మరికొందరు జ్యూస్ చేసుకుని తాగుతారు. బీట్‌రూట్‌లో ఐరన్, సోడియం, సెలీనియం, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి శరీరం అనేక వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది.. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటు అదుపులో ఉండటమే కాకుండా కొవ్వు మొదలైన వాటిని తగ్గించడంలో సహాయపడుతుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అందుకే బీట్ రూట్ ను తప్పనిసరిగా తీసుకోవాలంటున్నారు. బీట్ రూట్ రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో ఇప్పుడు తెలుసుకోండి.. బ్లడ్ ప్రెజర్ కంట్రోల్: బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఇందులో నైట్రేట్ ఉండటం వల్ల శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తికి సహాయపడుతుంది. బరువు నియంత్రణ: బీట్‌రూట్ రసంలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయ పడుతుంది. ఉదయాన్నే దీన్ని తాగడం వల్ల రోజంతా శరీరానికి శక్తి లభిస్తుంది. కాలేయానికి మేలు చేస్తుంది: బీట్‌రూట్‌లోని బీటైన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కాలేయంలో కొవ్వు ఆమ్లాలు పేరుకుపోకుండా చేస్తుంది. ఇది కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది: బీట్‌రూట్‌లో పొటాషియం పుష్కలంగా లభిస్తుంది. ఇది శరీరంలోని కండరాలు, నాడీ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. గుండెకు మేలు చేస్తుంది: బీట్‌రూట్ రసం తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. అలాగే శరీరంలో ప్లాస్మా నైట్రేట్ స్థాయిలను పెంచుతుంది. ఇది శరీరం స్టామినాను పెంచుతుంది. క్యాన్సర్ ప్రమాదం తగ్గుతుంది: బీట్‌రూట్ రసంలో యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇది క్యాన్సర్ ప్రమాదం నుండి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతుంది.



## వామ్మో.. రక్తహీనతతో బాధపడుతున్నారా..? డేంజర్ జోన్ నుంచి బయటపడాలంటే ఇలా చేయండి



ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలను ఎదుర్కొవలసి వస్తోంది.. ముఖ్యంగా పేలవమైన జీవనశైలి, అనారోగ్యమైన ఆహారం.. పని ఒత్తిడి.. ఇవన్నీ రోగాల బారిన పడేలా చేస్తున్నాయి. శరీరానికి కావలసిన పోషకాలు, విటమిన్లు అందకపోతే.. ప్రమాదంలో పడినట్లే.. అందుకే.. తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలంటున్నారు వైద్య నిపుణులు.. అయితే, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, మీ శరీరంలో తగినంత ఐరన్ ఉండటం చాలా ముఖ్యం. ఇనుము లోపం మీ ఆరోగ్యాన్ని తీవ్రంగా పాడు చేస్తుంది. శరీరంలో విటమిన్లు పుష్కలంగా ఉండటానికి కొన్ని ఆహారాలను తీసుకోవాలి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకోండి.. ఐరన్ లోపాన్ని నివారించేందుకు ఇవి తినండి.. దానిమ్మ: శరీరంలో విటమిన్లు, ఖనిజాలు ఉండటం చాలా ముఖ్యం. వీటి లోపం వల్ల అనేక వ్యాధులను ఎదుర్కోవాల్సి వస్తుంది. శరీరంలో ఐరన్ లోపం వల్ల అనేక రకాల సమస్యలు వస్తాయి. శరీరంలో ఐరన్ తక్కువగా ఉన్నప్పుడు, చాలా బలహీనత ఉంటుంది. ఐరన్ లోపం ఉన్నవారు ఆహారంలో దానిమ్మను చేర్చుకుంటే చాలా మంచిది.. దీనివల్ల రక్తహీనత సమస్య నుంచి బయటపడొచ్చు.. గుడ్డు: ఐరన్ లోపం ఉన్నవారు ఉదయం అల్పాహారంగా కూడా గుడ్లు తీసుకోవాలి. గుడ్లలో మంచి మొత్తంలో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, ఐరన్ ఉంటాయి. దీని వల్ల శరీరంలో ఐరన్ లోపం ఏర్పడదు.. గుడ్లలో విటమిన్ డి కూడా లభిస్తుంది. ఐరన్ లోపం ఉన్నవారు తప్పనిసరిగా గుడ్లు తినాలి. రెగ్యులర్ గా మీ ఆహారంలో ఒక గుడ్డును చేర్చుకోండి.. బీట్‌రూట్: రోజూ బీట్‌రూట్ తీసుకోవడం వల్ల మీ శరీరంలోని రక్తహీనత తొలగిపోతుంది. ఇనుము లోపం నయమైతే, అనేక వ్యాధులు కూడా నయమవుతాయి. రోజూ బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో ఐరన్ లోపాన్ని నివారించవచ్చు.. బీట్‌రూట్ తినడం వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. ఇది మీ కడుపులో మంచి బ్యాక్టీరియాను పెంచడంలో కూడా చాలా సహాయపడుతుంది. పాలకూర: పాలకూరలో కూడా ఐరన్ పుష్కలంగా ఉంటుంది. దీన్ని ప్రతిరోజూ మీ ఆహారంలో చేర్చుకోవడం చాలా మంచిది. పాలకూరలో కాల్షియం, సోడియం, ఖనిజ లవణాలు, క్లోరిన్, ఫాస్పరస్, అనేక ఇతర ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మీ శరీరాన్ని ఇనుము లోపం నుంచి దూరంగా ఉంచుతాయి. ఇంకా ఒత్తిడిని తగ్గించడం ద్వారా మీ శరీరాన్ని రిలాక్స్ చేయడంలో కూడా ఇవి సహాయపడతాయి. పండ్లు కూరగాయలు: తాజా పండ్లు, కూరగాయలు మీ శరీరానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అనేక వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచడంలో సహాయపడతాయి. తాజా, పండ్లు కూరగాయల్లో ఐరన్ ఎక్కువ పరిమాణంలో ఉంటుంది. కావున వీటిని ప్రతిరోజూ తింటే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు..

## గుడ్లలో కంటే ఎక్కువ ప్రోటీన్ కావాలా..? అయితే ఈ పప్పులను తినండి.. ఇక నో టెన్షన్..



శరీరాన్ని ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచుకోవడానికి విటమిన్లు, మినరల్స్‌తో పాటు ప్రొటీన్లు కూడా చాలా అవసరం. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి ప్రోటీన్ సహాయపడుతుంది. అయితే, శరీర అభివృద్ధి నుంచి రోగనిరోధక శక్తిని పెంచడానికి ప్రోటీన్ తోపాటు విటమిన్లు చాలా సహాయపడతాయి. ప్రోటీన్ మూలాలలో ఒకటి గుడ్లు.. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ రోజుకు కనీసం 1 గుడ్డు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, తృణధాన్యాల్లో (పప్పులు) గుడ్లు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయి. అయితే, చాలామంది గుడ్లు తినరు లేదా మాంసాహారం తీసుకోరు.. అలాంటి వారికి ప్రొటిన్ లోపం ఉంటుంది.. అలాంటి వారు శరీరంలో ప్రోటీన్ స్థాయిలను నిర్వహించడానికి వారు పప్పులను తినవచ్చు. కొన్ని పప్పుల్లో గుడ్లు కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. పప్పులలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. దీనిని అన్నం లేదా రొట్టెలతో తినవచ్చు. పప్పు చాలా మందికి సులభంగా జీర్ణం కాదు. అలాంటప్పుడు పప్పు చారు తినడం వల్ల శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. పప్పు ఆరోగ్యానికి చాలా మంచిది. కందిపప్పు, మసూర్ పప్పు, పెసర పప్పులో గుడ్ల కంటే ఎక్కువ ప్రొటీన్లు ఉంటాయని చెబుతున్నారు. కాబట్టి తల్లులు, అమ్మమ్మలు ఉపవాసం ఉన్నప్పుడు, శనగపప్పు ఉడకబెట్టి తింటారు. తద్వారా శరీరంలో ప్రోటీన్ లోపం ఉండదు. ముఖ్యంగా పెసర పప్పు కూడా బరువు తగ్గడంలో సహాయపడుతుంది. అంతే కాకుండా గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. కాబట్టి డైట్‌లో ఉన్నవారు కూడా పెసరపప్పు తింటే ప్రొటీన్ లెవెల్స్ అదుపులో ఉంటాయి జిమ్, యోగా లేదా ఇతర శారీరక శ్రమలలో పాల్గొనే వారికి పెసరపప్పు, కందిపప్పు, శనగల మొలకలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. ఎందుకంటే ఇందులో అధిక ప్రొటీన్‌తో పాటు క్యాల్షియం, ఐరన్ తగినంత మొత్తంలో ఉంటాయి. ఇంకా వీటిని కూరగా లేదా.. ఉడకబెట్టుకుని కూడా తినవచ్చు.. అందుకే డైలీ ఒక కప్పు పప్పును తింటే శరీరానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## రొమాన్స్ పండు.. ఉదయాన్నే పరగడుపున తింటే ఆ సమస్యలకు చెక్ పెట్టినట్లే.. ట్రై చేయండి..



ప్రస్తుత కాలంలో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి. కావున ఆరోగ్యంపై దృష్టిసారించడం మంచిది.. అందుకే ఆరోగ్యానికి మేలు చేసే పండ్లను తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి పండ్లలో కర్బూజ ఒకటి.. దీనిలోని పోషకాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. కర్బూజ పండులో నీటిశాతం ఎక్కువ.. కావున దీన్ని తినడం ద్వారా హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అయితే, ప్రతి రోజూ ఉదయాన్నే కర్బూజ తినడం వల్ల చాలా వ్యాధులకు చెక్ పెట్టవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.. ముఖ్యంగా వేసవి కాలంలో కర్బూజను తినడం వల్ల అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం కూడా తగ్గుతుంది. శరీరంలో నీటి కొరతను, పోషకాల కొరతను నివారించాలంటే దీనిని తప్పనిసరిగా తినాలి.. ముఖ్యంగా పరగడుపున (ఖాళీ కడుపుతో) తింటే చాలా మేలు జరుగుతుంది. కర్బూజ ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. కర్బూజను తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. గుండె సంబంధిత వ్యాధుల నుంచి ఉపశమనం: కర్బూజను రోజూ తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. దీనిలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంద. ఇది మీ రక్తాన్ని శుద్ధి చేయడంలో కూడా సహాయపడుతుంది. రక్త నాళాలలో రక్తం గడ్డకట్టడాన్ని నివారించడంలో ఇది మీకు చాలా సహాయపడుతుంది. దీన్ని ఉదయం ఖాళీ కడుపుతో తీసుకుంటే చాలా ప్రయోజనాలను పొందవచ్చు. కడుపు సమస్యలు దూరం: వేసవి కాలంలో ప్రజలకు కడుపు సంబంధిత సమస్యలు మొదలవుతాయి. అజీర్తి, మలబద్దకం, కడుపులో నొప్పి, జీర్ణ సమస్యలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతుంటారు. అయితే, ఈ సీజన్‌లో ఎక్కువ నూనె, మసాలాలు తీసుకోవడం చాలా ప్రమాదకరం. కావున, అలాంటివి తగ్గించి.. తేలికపాటి వస్తువులను అంటే సులభంగా జీర్ణమయ్యే వాటిని తీసుకోవడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కావున కర్బూజను తినడం చాలా మంచిది. కంటి సంబంధిత సమస్యలు: కర్బూజ తినడం వల్ల కంటి సంబంధిత సమస్యలు కూడా నయమవుతాయి. విటమిన్ ఎ బీటా కెరోటిన్ కర్బూజలో లభిస్తుంది. ఇది మీ కంటి చూపును మెరుగుపర్చి ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇంకా కంటిశుక్లం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా మీకు చాలా సహాయపడుతుంది. లైంగిక సమస్యల నుంచి ఉపశమనం: కర్బూజలోని విటమిన్ కె, ఇ కూడా పుష్కలంగా ఉంటాయి. దీని వలన ప్రత్యుత్పత్తి వ్యవస్థ బాగా పనిచేస్తుంది. దీనిని తినడం వల్ల లైంగిక సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మూత్రపిండాల్లో రాళ్లు: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.. వాటి నుంచి బయటపడేందుకు నిత్యం పలు రకాల మందులు వాడుతుంటారు. అలాంటి వారు రోజూ పుచ్చకాయను తీసుకుంటే.. కిడ్నీల్లో రాళ్ల సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు..

## ఒక్కటి.. ఒకే ఒక్కటి.. పడుకునే ముందు అరటిపండు తింటే ఏమవుతుందో తెలుసా..? అమేజింగ్ అంతే..

అరటిపండులో ఎన్నో పోషకాలు దాగున్నాయి. ఇవి శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే.. ఎప్పటికీ అందుబాటులో ఉండే అరటిపండును తినాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అరటిపండులో పొటాషియం, విటమిన్ సి, విటమిన్ బి6, ఫైబర్, మాంగనీస్ వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వాటిలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. అందుకే.. ఆరోగ్యానికి మేలు చేసే అరటిపండును తింటే.. శరీరానికి అనేక ప్రయోజనాలను కలుగుతాయని పేర్కొంటున్నారు.. అయితే, పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల నిద్ర, జీర్ణక్రియతోపాటు మొత్తం ఆరోగ్యంపై మంచి ప్రభావం చూపుతుంది. నిద్రపోయే ముందు అరటిపండును తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకోండి.. మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది: అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో యాసిడ్ ఉంటుంది. ఇది సెరోటోనిన్‌గా.. మెలటోనిన్‌గా మారుతుంది. ఇవి నిద్రను నియంత్రించడంలో సహాయపడే న్యూరోట్రాన్స్‌మిటర్‌లు. కండరాల సడలింపు: అరటిపండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. ఇవి కండరాలను సడలించే లక్షణాలకు ప్రసిద్ధి చెందిన ఖనిజాలను కలిగి ఉంటాయి. పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ కండరాలు విశ్రాంతి తీసుకోవడానికి, మరింత ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: అరటిపండ్లు మితమైన గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. అంటే అవి నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి. పడుకునే ముందు ఒకటి తినడం వల్ల రాత్రంతా రక్తంలో చక్కెర స్థాయిలలో వచ్చే అవాంతరాలను నివారించవచ్చు. ఆకలి బాధను నివారిస్తుంది:అరటిపండ్లు ఫైబర్ కు మంచి మూలం.పడుకునే ముందు అరటిపండు తినడం వల్ల రాత్రి సమయంలో ఆకలి బాధలను నివారిస్తుంది. నిరంతరాయంగా నిద్రపోయేలా చేస్తుంది. పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.. అరటిపండ్లు విటమిన్లు సి, బి6, పొటాషియం, మాంగనీస్ వంటి అవసరమైన పోషకాలతో నిండి ఉన్నాయి.పడుకునే ముందు వాటిని తీసుకోవడం వల్ల మీ శరీరానికి ఈ పోషకాలు అందుతాయి. ఇది మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

# వ్యాపారం

## మీరు ఎస్‌బీఐ కార్డులు ఉపయోగిస్తున్నారా.? అయితే మీకో బ్యాడ్ న్యూస్..




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఎస్‌బీఐ తమ ఖాతాదారులకు ఒక బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఎస్‌బీఐ కార్డులపై ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఏ బ్యాంక్ అయిన తమ ఖాతాదారులకు అందించే కార్డులపై ఛార్జీలు వసూలు చేస్తుందనే విషయం తెలిసిందే. ఈ ఛార్జీలను బ్యాంకులు ఏడాదికి ఒకసారి అకౌంట్ హెూల్డర్స్ నుంచి వసూలు చేస్తాయి. అయితే తాజాగా ఈ ఛార్జీలను పెంచుతూ ఎస్‌బీఐ నిర్ణయం తీసుకుంది. కొన్ని డెబిట్ కార్డులకు సంబంధించిన వార్షియ మెయింటెనెన్స్ ఛార్జీలను పెంచుతున్న ఎస్‌బీఐ అధికారికంగా ప్రకటించింది. పెంచిన ఈ ఛార్జీలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఇందులో భాగంగా ఎస్‌బీఐ క్లాసిక్, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై ఛార్జీలను ఏకంగా రూ. 75 పెంచేసింది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీ రూ. 125తో పాటు అదనంగా జీఎస్టీ ఉండగా ప్రస్తుతం దీనిని రూ. 200లతో పాటు జీఎస్టీకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇక యువ, గోల్డ్, కాంబో డెబిట్ కార్డ్, మై కార్డ్ (ఇమేజ్ కార్డ్) వాంటి వాటిపై ఏకంగా 50 శాతం మేర ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీలు రూ. 175ం జీఎస్టీగా ఉండగా, ప్రస్తుతం రూ. 250ం జీఎస్టీకి పెంచచారు. వీటితో పాటు ప్లాటినమ్ డెబిట్ కార్డు ఛార్జీలను కూడా పెంచేశారు. వీటిపై యాన్యువల్ ఛార్జీలను 30 శాతం పెంచారు. ప్రస్తుతం వీటిపై ఏడాదికి రూ. 250 ప్లస్ జీఎస్టీగా ఉండగా, రూ. 325కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ ప్రైడ్ ప్రీమియమ్ బిజినెస్ డెబిట్ కార్డు వంటి వాటి ప్రీమియం కార్డుల ఛార్జీల్ని రూ. 350 ప్లస్ జీఎస్టీ నుంచి రూ. 425 ప్లస్ జీఎస్టీగా నిర్ణయించింది. ఇక్కడ జీఎస్టీ ప్రతి దాంట్లో 18 శాతంగా ఉంటుంది. ఎస్‌బీఐ తీసుకున్న ఈ నిర్ణయంతో యూజర్లపై భారం పడనుంది.

## హీరో ఈవీ స్కూటర్‌పై షాకింగ్ ఆఫర్లు.. ఏకంగా రూ.27 వేల తగ్గింపు



భారతదేశంలో ఈవీ వాహన మార్కెట్ దినదినాభివృద్ధి చెందుతుంది. అన్ని కంపెనీలు సరికొత్త ఆఫర్లను అందిస్తూ ఈవీ వాహనాల కొనుగోలును ప్రోత్సహిస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ఆర్థిక ముగింపు నేపథ్యంలో ప్రత్యేక ఆఫర్లను ఇస్తున్నాయి. తాజాగా హీరో మోటోకార్ప్‌కు సంబంధించిన ఎలక్ట్రిక్ బ్రాండ్ విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై కంపెనీ ఆకర్షణీయమైన తగ్గింపులను అందిస్తోంది. ముఖ్యంగా మార్చి 31లోపు విడా ఈవీ స్కూటర్ కొనుగోలు చేస్తే రూ.27 వేల భారీ తగ్గింపును అందిస్తుంది. అయితే అధునాతన ఫీచర్లతో వచ్చే ఈవీ స్కూటర్‌పై ఆఫర్లను ఎలా పొందాలో? తెలుసుకుందాం. మార్చి నెలలో తమ అమ్మకాలను పెంచుకోవడానికి అనేక ఎలక్ట్రిక్ స్కూటర్ తయారీదారులు ఆఫర్లు, డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ క్రమంలో విడా ఎలక్ట్రిక్ స్కూటర్‌పై హీరో ఎలక్ట్రిక్ కూడా డిస్కౌంట్లను అందిస్తోంది. మార్చి 2024లో విడా వీ1 లైనప్‌లో రూ. 27 వేల వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని కంపెనీ అందిస్తోంది. కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం ఈ ప్యాకేజీ వాలిడిటీ ఐదేళ్లపాటు ఉంటుంది. ఈ స్కూటర్ మార్చి 31, 2024 లోపు కొనుగోలు చేసినట్లయితే ఐదు సంవత్సరాలు లేదా 50 వేల కిలోమీటర్ల పొడిగించిన బ్యాటరీ వారంటీని, రెండు వేల కంటే ఎక్కువ ఫాస్ట్ ఛార్జింగ్ పాయింట్‌లకు యాక్సెస్, ఉచిత సేవ, 24ఐ7 రోడ్‌సైడ్ అసిస్టెన్స్‌ను అందిస్తుంది. యాప్‌లో కనెక్టివిటీ, సేఫ్టీ ఫీచర్‌లను ఉపయోగించడానికి అనువుగా ఉంటుంది. హీరో కంపెనీకు సంబంధించిన విడా ఎలక్ట్రిక్ స్కూటర్ క్రూయిజ్ కంట్రోల్, బూస్ట్ మోడ్, టూ-వే థొరెటల్, కీ-లెస్ యాక్సెస్, ఏడు అంగుళాల టీఎఫ్‌టీ టచ్‌స్క్రీన్ వంటి అనేక ఫీచర్లతో అందిస్తున్నారు. కంపెనీ తెలిపిన వివరాల ప్రకారం ఈ స్కూటర్‌ను పూర్తి ఛార్జ్ తర్వాత 110 కిలోమీటర్ల వరకు నడపవచ్చు. దీని గరిష్ట వేగం గంటకు 80 కిలోమీటర్ల వరకు ఉంటుంది. విడా వీ1 ప్లస్ వేరియంట్‌ను హీరో మోటోకార్ప్ నుండి రూ. 97800 ఎక్స్-షోరూమ్ ధరతో కొనుగోలు చేయవచ్చు. అలాగే విడా వి1 ప్రో ఎలక్ట్రిక్ స్కూటర్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 1.26 లక్షలుగా ఉంది.

## న్యూ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఆకట్టుకోనున్న వన్‌ప్లస్ 13

వన్‌ప్లస్ 12కు కొనసాగింపుగా రానున్న వన్‌ప్లస్ 13 స్పెసిఫికేషన్స్ ఆన్‌లైన్‌లో లీకయ్యాయి. ఫ్రెష్ డిజైన్, కెమెరా అప్‌గ్రేడ్స్‌తో ఈ డివైజ్ కస్టమర్ల ముందుకు రానుందని చెబుతున్నారు. లీకైన వివరాల ప్రకారం కెమెరా మాడ్యూల్‌లో మార్పులతో పాటు డిజైన్‌లో మార్పుచేర్పులు ఉంటాయని భావిస్తున్నారు. రానున్న వన్‌ప్లస్ 13 రీవ్యాంప్డ్ కెమెరా మాడ్యల్ డిజైన్ కలిగిఉంటుందని వన్‌ప్లస్ క్లబ్ పోస్ట్ వెల్లడించింది. వన్‌ప్లస్ 12 సిరీస్‌లో కనిపించే డిజైన్‌కు భిన్నంగా వన్‌ప్లస్ 13 రీడిజైన్‌తో కస్టమర్ల ముందుకు రానుంది. ఒప్పో సబ్సిడరీ వన్‌ప్లస్ లేటెస్ట్ డివైజ్‌లో 50 ఎంపీ మెయిన్ కెమెరా, 6ఎక్స్ ఆప్టికల్ జూమ్‌తో కూడిన 50 ఎంపీ పెరిస్కోర్ కెమెరాలు వంటి ఫీచర్లను కలిగిఉంటుందని డిజిటల్ చాట్ స్టేషన్ అంచనా వేసింది. వీటికి తోడు వన్‌ప్లస్ 13 క్వాల్‌కాం నెక్ట్స్ జెన్ చిప్ స్నాప్‌డ్రాగన్ 8జెన్ 4చిప్‌సెట్‌పై రన్ అవుతుందని భావిస్తున్నారు. ఇక వన్‌ప్లస్ 13 2కే స్క్రీన్, అల్ట్రాసోనిక్ ఫింగర్‌ప్రింట్ సెన్సర్‌ను కలిగిఉంటుందని అంచనా.



## ఎఫ్‌డీల్లో పెట్టుబడితో రాబడితో పాటు నష్టాలెన్నో..!

# సీనియర్ సిటిజన్లకు ఈ జాగ్రత్తలు మస్ట్



భారతదేశంలో చాలా మంది కష్టపడి సంపాదించిన సొమ్మును నమ్మకమైన రాబడి కోసం ఫిక్స్ డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతున్నారు. అయితే ఎఫ్‌డీలను మన సొమ్ముకు ఎంత భద్రతనిస్తాయో? అంతేస్థాయిలో నష్టాలు తీసుకొస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం వల్ల ఎఫ్‌డీలు పెద్ద ముప్పును ఎదుర్కొంటాయని స్పష్టం చేస్తున్నారు. ద్రవ్యోల్బణం వల్ల 20 సంవత్సరాల వ్యవధిలో మన ఎఫ్‌డీలపై 60 శాతం రాబడిని తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. ఎఫ్‌డీలు స్థిరత్వం, హామీతో కూడిన రాబడిని అందిస్తున్నప్పటికీ అవి ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు అతీతం కావని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం కోసం తరచుగా ఎఫ్‌డీలపై ఆధారపడే సీనియర్ సిటిజన్లకు ఇది ఒక ప్రత్యేక సవాలుగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీల పెట్టుబడితో వచ్చే రిస్క్‌ల గురించి వివరాలను తెలుసుకుందాం. ఎఫ్‌డీల మన సొమ్ముకు మంచి భద్రతను అందిస్తున్నా వాటి రాబడులు ద్రవ్యోల్బణం ద్వారా గణనీయంగా తగ్గుతాయి. ఉదాహరణకు ఎవరైనా ఆరు శాతం వార్షిక వడ్డీ రేటుతో ఎఫ్‌డీలో రూ.1 కోటి పెట్టుబడి పెడితే వార్షిక ద్రవ్యోల్బణం రేటు ఐదు శాతంగా నిర్ణయించిన తర్వాత పెట్టుబడికి సంబంధించిన వాస్తవ విలువ కాలక్రమేణా గణనీయంగా తగ్గిపోతుంది. 20వ సంవత్సరం నాటికి ద్రవ్యోల్బణం ఎఫ్‌డీ రిటర్న్ నుంచి దాదాపు రూ. 2 కోట్లను నష్టం చేకూరుస్తుంది. దీర్ఘకాలిక పొదుపుల పై ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రతికూల ప్రభావాన్ని అంచనా వేయాలని నిపుణులు సూచిస్తున్నారు. సీనియర్ సిటిజన్లు, ప్రత్యేకించి స్థిర ఆదాయ వనరులపై ఆధారపడే వారు పెరుగుతున్న ఆరోగ్య సంరక్షణ ఖర్చుల కారణంగా ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు గురవుతారు. ఈ ప్రమాదాన్ని తగ్గించడానికి నిపుణులు తమ పెట్టుబడి పోర్ట్ఫోలియోను ఎఫ్‌లకు మించి వైవిధ్యపరచాలని సీనియర్లకు సలహా ఇస్తున్నారు. మ్యూచువల్ ఫండ్స్, స్టాక్స్, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్మెంట్ ట్రస్ట్‌లు, బంగారం, బాండ్లు వంటి ఆస్తుల్లో పెట్టుబడి పెట్టాలని వివరిస్తున్నారు. ఇవి దీర్ఘకాలికంగా ఎఫ్‌డీలతో పోల్చితే చారిత్రాత్మకంగా మెరుగైన రాబడిని అందిస్తాయని పేర్కొంటున్నారు. సీనియర్లు మ్యూచువల్ ఫండ్లలో సిస్టమాటిక్ ఉపసంహరణ ప్రణాళికలు ఎంచుకోమని సలహా ఇస్తున్నారు. ఇవి ఎఫ్‌డీల కంటే మెరుగైన పోస్ట్-టాక్స్ రిటర్న్‌ను అందించేటప్పుడు స్థిరమైన ఆదాయ ప్రవాహాన్ని అందిస్తాయని చెబుతున్నారు. ఇండెక్స్ బాండ్ల వంటి ద్రవ్యోల్బణం రక్షిత సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడం వల్ల కూడా మంచి ఆదాయాన్ని పొందవచ్చని చెబుతున్నారు. వృద్ధులకు ఆర్థిక పరిస్థితుల గురించి తెలియజేయడంతో అనుభవజ్ఞులైన ఆర్థిక నిపుణుల సహాయంతో వారి పెట్టుబడి పోర్ట్ ఫోలియోను క్రమం తప్పకుండా సమీక్షించడం చాలా అవసరం. వైవిధ్యభరితమైన విధానాన్ని అవలంబించడంతో వారి పొదుపుపై ద్రవ్యోల్బణం ప్రభావాన్ని అర్థం చేసుకోవడం ద్వారా సీనియర్లు పదవీ విరమణలో వారి ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడుకోవచ్చని వివరిస్తున్నారు.

# ఆటోమొబైల్ రంగంలో విప్లవం.. సముద్రపు నీటితో నడిచే కారు ఆవిష్కరణ




పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా సరికొత్త ఆవిష్కరణలు అందరినీ అబ్బురపరుస్తున్నాయి. సాధారణంగా కారు అంటే ఇందనం లేదా ఇటీవల కాలంలో విద్యుత్ శక్తితో నడుస్తాయి. అయితే సముద్రపు నీటితో నడిచే కారును ఇటీవల ఓ కంపెనీ అభివృద్ధి చేసింది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ పేరుతో సముద్రపు నీటితో నడిచే మొట్టమొదటి కారును జర్మన్ కంపెనీ క్వాంట్ అభివృద్ధి చేసింది. ఈ కారు కేవలం ఉప్పునీటితో ఇంధనంగా పనిచేసే ఎలక్ట్రోలైట్ ఫ్లో సెల్ పవర్ సిస్టమ్‌పై నడుస్తుంది. ఈ కారు నడిచేది విద్యుత్ శక్తితో అయినా ఆ విద్యుత్‌ను సముద్రుప నీటితో పొందవచ్చు. ఈ సాంకేతికత ఎలక్ట్రిక్ వాహనాలలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ కారు గురించి వివరాలను తెలుసుకుందాం. ఎలక్ట్రిక్, హైడ్రోజన్ ఇంధన సెల్ కార్లు ఇటీవలి కాలంలో ప్రజాదరణ పొందాయి. అయితే ఆయా కార్ల బ్యాటరీలను రీఛార్జ్ చేయడంతో పాటు హైడ్రోజన్ ట్యాంకులకు ఇంధనం నింపడం పెద్ద సమస్యగా మారుతుంది. ఈ నేపథ్యంలో క్వాంట్ కంపెనీ తీసుకొచ్చిన తాజా ఆవిష్కరణతో ఆ సమస్యలకు చెక్ పడనుంది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ సముద్రపు నీటి శక్తిని వినియోగించే ప్రత్యేకమైన పవర్‌ట్రెయిన్‌ని ఉపయోగించి పనిచే స్తుంది. ఇది విద్యుత్ విశ్లేషణ అనే ప్రక్రియ ద్వారా సముద్రపు నీటిని హైడ్రోజన్, ఆక్సిజన్‌గా విభజించే విద్యుత్ విశ్లేషణ రియాక్టర్‌ను ఉపయోగించుకుంటుంది . ఉత్పత్తి చేసిన హైడ్రోజన్ కారు ఇంధన కణాలలోకి అందించబడుతుంది. అయితే ఆక్సిజన్ వాతావరణంలోకి విడుదల అవుతుంది. ఇంధన కణాల లోపల హైడ్రోజన్ గాలి నుండి ఆక్సిజన్‌తో కలిసి విద్యుత్ ప్రవాహాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఈ విద్యుత్తు కారుకు సంబంధించిన ఎలక్ట్రిక్ మోటార్లతో పాటు అన్ని ఇతర విద్యుత్ వ్యవస్థలకు శక్తినివ్వడానికి ఉపయోగిం చబడుతుంది. క్వాంట్- ఈ స్పోర్ట్‌లిమౌసిన్ ఒక ఎలక్ట్రిక్ వాహనం. అయితే ఇది రీఛార్జ్ చేయడానికి ఎలక్ట్రిక్ గ్రిడ్‌లోకి ప్లగ్ చేయాల్సిన అవసరం సముద్రపు నీటిని ఇంధన వనరుగా ఉపయోగించి డిమాండ్‌పై దాని సొంత విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఇది చాలా ఇతర ఎలక్ట్రిక్ వాహనాలతో పోలిస్తే ఇది అత్యుత్తమ శ్రేణి, రీఫ్యూయలింగ్ సామర్థ్యాలను అందిస్తుంది. పవర్‌ట్రెయిన్ పూర్తిగా ఉద్గార రహితంగా వస్తుంది. క్వాంట్-ఈ స్పోర్ట్‌లిమౌసిన్ నానోఫ్లోసెల్ హెూల్డింగ్స్ ద్వారా రిలీజ్ చేసింది. లీచ్‌టెన్‌స్టెయిన్‌లో ఉన్న ఒక పరిశోధన, అభివృద్ధి సంస్థ. ఈ కంపెనీ ఫ్లో సెల్ బ్యాటరీ, డ్రైవ్ టెక్నాలజీపై దృష్టి పెడుతుంది . నానోఫ్లోసెల్ ఉప్పునీటితో నడిచే ఎలక్ట్రిక్ వాహనాన్ని రూపొందించే లక్ష్యంతో 2014లో క్వాంట్ ఇ-స్పోర్ట్‌లిమౌసిన్‌ని అభివృద్ధి చేయడం ప్రారంభించింది. 2014లో మొదటి డ్రైవ్ చేసే ప్రోటోటైప్‌ను ఆవిష్కరించడానికి ముందు కంపెనీ ఫ్లో సెల్ టెక్నాలజీని పరిశోధించడం, పరీక్షించడం కోసం చాలా సంవత్సరాలు గడిపింది. విస్తృతమైన పరీక్ష, శుద్దీకరణ తర్వాత, నానోఫ్లోసెల్ 2018లో క్వాంట్ ఇ-స్పోర్ట్‌లిమౌసిన్‌కు సంబంధించిన తుది ఉత్పత్తి నమూనాను వెల్లడించింది. ఉప్పునీటితో ఇంధనంగా నడిచే ఫ్లో సెల్ బ్యాటరీతో నడిచే మొదటి స్ట్రీట్-లీగల్ ఎలక్ట్రిక్ వాహనంగా కంపెనీ దీనిని పేర్కొంది .

## చరిత్రలో తొలిసారిగా బీజింగ్‌ను వెనక్కి నెట్టిన ముంబై.. బిలియనీర్ల నిలయంగా ముంబై



దేశ ఆర్థిక రాజధాని ముంబై ఇప్పుడు బిలియనీర్ల నిలయంగా మారింది. బీజింగ్‌కు ఆసియా బిలియనీర్ క్యాపిటల్ హెూదాను ముంబై లాగేసుకుంది. హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2024 తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం, ప్రస్తుతం 92 మంది బిలియనీర్లు ముంబైలో నివసిస్తున్నారు. చరిత్రలో తొలిసారిగా ముంబై బీజింగ్‌ను వెనక్కి నెట్టింది. మన ముంబైకి చెందిన ఈ బిలియనీర్లు తమ సంపదను నిరంతరం పెంచుకుంటున్నారు. మరోవైపు పొరుగున ఉన్న చైనా పరిస్థితి దారుణంగా ఉంది. అక్కడ ధనవంతుల సంపద క్రమంగా తగ్గుతూ వస్తోంది. ముంబై నగరంలో కొత్తగా 27 మంది బిలియనీర్లు హురున్ రిచ్ లిస్ట్ ప్రకారం ముంబై నగరంలో కొత్తగా 27 మంది బిలియనీర్లు చేరారు. మరోవైపు, బీజింగ్‌లో ఈ సంఖ్య 6 మాత్రమే. భారతదేశంలో పెరుగుతున్న బిలియనీర్ల సంఖ్య దేశ పటిష్ట ఆర్థిక వ్యవస్థతో ముడిపడి ఉంది. భారతదేశం పెరుగుతున్న ఆర్థిక బలాన్ని ప్రపంచం మొత్తం గుర్తించింది. కొత్త బిలియనీర్ల సంఖ్య పరంగా భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానంలో నిలిచింది. ఈ జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ పేరు మొదటి స్థానంలో నిలిచింది. ఆసియాలోనే అత్యంత ధనవంతుడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి సంపన్నుల జాబితాలో ముఖేష్ అంబానీ పేరును చేర్చడం ద్వారా భారతదేశ ఆర్థిక ఆధిపత్యం కొనసాగుతోంది. భారతదేశంలో సంపద పెరిగింది.. చైనాలో తగ్గింది భారతదేశం, చైనాల మధ్య సంపద వృద్ధి ధోరణులు పూర్తిగా విరుద్ధంగా కనిపిస్తున్నాయి. చైనాలోని 573 బిలియనీర్ల సంపదలో క్షీణత ఉంది. అదే సమయంలో, ఈ ధోరణి భారతదేశంలో 24 మంది బిలియనీర్లతో మాత్రమే కనిపించింది. ప్రపంచ ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ, భారతదేశ మొత్తం సంపద గత ఏడాదితో పోలిస్తే 51 శాతం పెరిగింది. ముంబై సంపద కూడా 47 శాతం పెరిగితే బీజింగ్‌లో 28 శాతం తగ్గింది. ఇది ఆసియాలోని నగరాల్లో ముంబై స్థానాన్ని మరింత బలోపేతం చేసింది. భారతదేశంలోని బిలియనీర్ల సగటు సంపద కేవలం 3.8 బిలియన్ డాలర్లు. చైనాది కేవలం 3.2 బిలియన్ డాలర్లు. ముంబై పురోగతి గ్రాఫ్ వేగంగా పెరుగుతోంది. ముంబై పురోగతి గ్రాఫ్ వేగంగా పెరుగుతోందని హురున్ ఇండియా వ్యవస్థాపకుడు, ప్రధాన పరిశోధకుడు అనస్ రెహ్మాన్ జునైద్ అన్నారు. గ్లోబల్ రిచ్ లిస్ట్ 2024 దీనిని నిర్ధారిస్తోంది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ వేగంగా అడుగులు వేస్తోంది. ఈ ప్రయాణంలో భారతదేశంలోని బిలియనీర్లు కూడా తమ పూర్తి సహకారం అందిస్తున్నారు.

## దేశీ మార్కెట్‌లో త్వరలో వివో ఎక్స్ ఫోల్డ్ 3 లాంఛ్



దేశీ మార్కెట్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ వివో ఎక్స్ ఫోల్డ్ 3ని వివో త్వరలో లాంఛ్ చేయనుంది. అత్యంత థిన్ డిజైన్‌తో రానున్న ఈ ఫోల్డబుల్ ఫోన్ శక్తివంతమైన క్వాల్‌కాం స్నాప్‌డ్రాగన్ 8 జెన్ 3 ప్రాసెసర్‌పై రన్ అవుతుంది. భారత్‌లో ఇప్పటికే వన్‌ప్లస్ ఓపెన్, గెలాక్సీ జడ్ ఫోల్డ్ 5 పేరుతో రెండు ప్రముఖ ఫోల్డబుల్ డివైజ్‌లు ఉండగా వివో ఎక్స్ ఫోల్డ్ 3 ఎంట్రీపై ఆసక్తి నెలకొంది. అయితే ఈ దిగ్గజ బ్రాండ్లకు వివో ఫోల్డబుల్ ఎలాంటి పోటీ ఇస్తుందనేది ఉత్కంఠ రేపుతుందని టెక్ నిపుణులు చెబుతున్నారు. ఎక్స్ ఫోల్డ్ 2 12.9 ఎంఎం స్లీక్‌తో సన్నటి ఫోన్‌గా మార్కెట్‌లోకి రావడంతో దాని కొనసాగింపుగా వస్తున్న వివో ఎక్స్ ఫోల్డ్ 3 మరింత థిన్‌గా ఉండనుంది. ఇక వివో చైనా మార్కెట్‌లో వివో ఎక్స్ ఫోల్డ్ 3, ఎక్స్ ఫోల్డ్ 3 ప్రొను లాంఛ్ చేయడంతో స్పెసిఫికేషన్స్‌పై క్లారిటీ నెలకొంది. వివో ఎక్స్ ఫోల్డ్ 3, ఫోల్డ్ 3 ప్రొ ఒకే ఓఎల్ఈడీ డిస్‌ప్లేను కలిగిఉంటాయి. ఎక్స్ ఫోల్డ్ 3 ప్రొ ఇంటిగ్రేటెడ్ అల్ట్రా-సోనిక్ ఫింగర్‌ప్రింట్ స్కానర్ ఫీచర్‌ను కలిగిఉంది. ఇక డిజైన్ విషయానికి వస్తే వివో ఎక్స్ ఫోల్డ్ 3 సిరీస్‌లో రెండు వేరియంట్లలో స్టాండర్డ్ వేరియంట్ ఫోల్డ్ చేసినప్పుడు కేవలం 4.65 ఎంఎంతో థిన్నెస్ట్ ఫోల్డబుల్ ఫోన్‌గా చెబుతున్నారు. ఇది ఐఫోన్ 15 ప్రొ మ్యాక్స్ కంటే బరువు తక్కువగా ఉంటుంది. కెమెరా ఫీచర్లను పరిశీలిస్తే వివో ఎక్స్ ఫోల్డ్ 3 వెనుకభాగంలో మూడు కెమెరాలు ఉన్నాయి. 50ఎంపీ మెయిన్ కెమెరా, వైడ్‌యాంగిల్ షాట్స్ కోసం మరో 50ఎంపీ కెమెరా, పోర్ట్రయిట్ షాట్స్ కోసం 50ఎంపీ రెగ్యులర్ వెర్షన్ కమెరాలున్నాయి. ఎక్స్ ఫోల్డ్ 3 5500ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యంతో 80డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్ చేయనుండగా, ఫోల్డ్ 3 ప్రొ 100డబ్ల్యూ ఫాస్ట్ చార్జింగ్ సపోర్ట్‌తో 5700ఎంఏహెచ్ బ్యాటరీ సామర్థ్యం కలిగిఉంది.

## భారత్‌లో 22.5లక్షల వీడియోలు డిలీట్ చేసిన యూట్యూబ్..! కారణాలు ఏంటంటే..?

గూగుల్ యాజమాన్యంలో యూట్యూబ్ అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో భారత్‌లో 22.5లక్షల వీడియోలను తొలగించింది. కమ్యూనిటీ కమ్యూనిటీ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు వీడియోలను తొలగించినట్లు యూట్యూబ్ తెలిపింది. అదే సమయంలో ప్రపంచవ్యాప్తంగా 90లక్షల వీడియోలను తొలగించినట్లు ఓ నివేదిక పేర్కొంది. ఈ వీడియోల్లో 96శాతం కమ్యూనిటీ గైడ్‌లైన్స్‌ను ఉల్లంఘించినట్లు గుర్తించామని.. అయితే 53.46శాతం వీడియోలు ఒక వ్యూ రాక ముందే తొలగించినట్లు నివేదిక పేర్కొంది. కమ్యూనిటీ మార్గదర్శకాల్లో స్పమ్, సున్నితమైన కంటెంట్, హింసాత్మక కంటెంట్, తప్పుడు సమాచారం, డీప్‌ఫేక్ మొదలైనవి ఉన్నాయి. ఇక అక్టోబర్-డిసెంబర్ 2023 మధ్య 2కోట్ల ఛానెల్స్‌ను సైతం డిలీట్ చేసింది. గత త్రైమాసికంతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపుగా ఉందని నివేదిక పేర్కొంది. అయితే, ఛానెల్స్‌ను రద్దు చేసిన సమయంలో వీడియోలు సైతం తొలగించనున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో 9 కోట్లకుపైగా వీడియోలు తొలగించినట్లు యూట్యూబ్ పేర్కొంది. ఛానెల్స్ తొలగింపునకు ప్రధాన కారణాల్లో స్పామ్, తప్పుదారి పట్టించే కంటెంట్ 92.8శాతం ఉందని.. 4.5శాతం అశ్లీల కంటెంట్ ఉందని పేర్కొంది. అయితే, యూట్యూబ్ 90 రోజుల్లో మూడుసార్లు మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే యూట్యూబ్ ఛానెల్‌ను రద్దు చేస్తుంది. భారత్‌లో 22.5లక్షల వీడియోలను తొలగించగా.. ఆ తర్వాత సింగపూర్ (,124,387), అమెరికాలో (7,88,354) వీడియోలను తొలగించింది.

# మోహన్ లాల్ చిత్ర రికార్డులు బ్రేక్ 300 కోట్లు వసూలు చేసని కొత్తలోక



చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాస్తోంది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. 300 కోట్ల క్లబ్‌లో చేరినట్లు టాక్. విడుదలైన నెల రోజులకే ఓటీటీకి వచ్చేస్తున్న తరుణంలో 'కొత్తలోక' మాత్రం ఇంకా థియేటర్‌లోనే ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్ కీలక పాత్రలో డొమినిక్ అరుణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కేవలం రూ.30 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ మూవీ విడుదలైన 40 రోజుల్లో రూ.300 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఈ ఏడాది వచ్చిన 'ఎల్2: ఎంపురాన్' ఇప్పటివరకూ మలయాళంలో అత్యధిక వసూళ్లు (రూ.265.5 కోట్లు) రాబట్టిన చిత్రంగా ఉండేది. ఆ రికార్డును 'కొత్తలోక' బద్దలు కొట్టింది. వీటి తర్వాత 'తుడురమ్' రూ.242 కోట్లతో మూడో స్థానంలో ఉంది. డొమినిక్ అరుణ్ కథను నమ్మి నటుడు దుల్కర్ సల్మాన్ పెద్ద సాహసం చేశాడు. 'కొత్తలోక' నటీనటులు, సాంకేతిక వర్గంపై రూ.30 కోట్లు ఖర్చు చేయడం చూస్తే, దుల్కర్ ఆ కథను ఎంతగా నమ్మాడో అర్థమవుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్రబృందం కష్టపడింది. ఇప్పటివరకూ కల్యాణి ప్రియదర్శన్ నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా కథ, కథనాలు వైవిధ్యంగా ఉండటంతో కేవలం మౌత్ టాక్‌తోనే దూసుకు పోయింది. ఇప్పుడు ఏకంగా మలయాళ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. ఇక ఈ చిత్రం ఓటీటీలో ఎప్పుడొస్తుందా? అని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబరు 20వ తేదీ నుంచి జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కు తీసుకొచ్చే అవకాశాలున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మరోవైపు 'లోక' యూనివర్స్ కొనసాగుతుందని ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఇందులోభాగంగా 'లోక: చాప్టర్2'ను నిర్మాత దుల్కర్ సల్మాన్ ఇటీవల ప్రకటించారు. ఇందులో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# అప్పట్లో రామ్‌గోపాల్ వర్మ అంటే ఎవరో తెలీదు

### శివ సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపిందన్న శేఖర్ కమ్ముల

ఇండస్ట్రీని 'శివ' సినిమాకు ముందు తర్వాత అని చూడొచ్చని ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల అన్నారు. అగ్ర కథానాయకుడు నాగార్జున హీరోగా రాంగోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'శివ' మరోసారి అలరించేందుకు సిద్ధమైన విషయం తెలిసందే. నవంబర్ 14న ఈ సినిమా రీరిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ సినిమా రోజులను గుర్తుచేసుకున్నారు. అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో తనకు తెలియదన్నారు. టాలీవుడ్ చరిత్రలో మలుపుతిప్పిన సినిమాగా గుర్తింపు పొందింది 'శివ'. నాగార్జున హీరోగా, రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగు సినీ పరిశ్రమకు కొత్త దిశను చూపింది. 1989లో విడుదలైన ఈ సినిమా, సాంకేతికంగా, కథా పద్ధతిలో, మేకింగ్‌లో విప్లవాత్మక మార్పులను తెచ్చింది. యాక్షన్ చిత్రాలకే కాదు, కాలేజీ డ్రామాలకు కూడా రియలిస్టిక్ టచ్ ఇచ్చిన మొదటి తెలుగు సినిమా ఇది అని సినీ అభిమానులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. ఇప్పుడు ఈ లెజెండరీ సినిమా మళ్లీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. నవంబర్ 14న 'శివ' రీ-రిలీజ్ అవుతున్న సందర్భంగా ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని గురించి తన భావాలను పంచుకున్నారు. 'అప్పట్లో రామ్ గోపాల్ వర్మ అంటే ఎవరో నాకు తెలియదు. కానీ 'శివ' సినిమా చూశాక సినిమా అంటే ఏమిటో, దాన్ని ఎలా ఆలోచించాలో అర్థమైంది. ఆ సినిమా నా దృష్టి, నా ఆలోచనా విధానాన్ని పూర్తిగా మార్చేసింది' అంటూ కమ్ముల పేర్కొన్నారు. ఆయన చెప్పిన ఈ మాటలు ఆ సినిమాకు ఉన్న ప్రాముఖ్యతను మరోసారి గుర్తు చేస్తున్నాయి. రియలిస్టిక్ సినిమాలకు పేరుగాంచిన శేఖర్ కమ్ముల దృష్టిలో 'శివ' కేవలం ఒక సినిమా కాదు, అది ఒక పాఠశాల లాంటిదట. ఈ సినిమా ప్రభావం తన దర్శకత్వ శైలిలో కూడా కనిపిస్తుందని తెలిపారు.



# బద్రీనాథ్‌తో 40కోట్లు బొక్క అల్లు అరవింద్


అల్లు అర్జున్ ఇప్పుడు ఐకాన్ స్టార్ గా ఇండియా రేంజ్ లో దూసుకుపోతున్నాడు. పుష్ప సినిమా తర్వాత ఆయనకు పాన్ ఇండియా మార్కెట్ బాగా పెరిగింది. వందల కోట్ల బిజినెస్ చేస్తోంది ఆయన సినిమా. అయితే ఈ స్థాయిలో బన్నీ సినిమాలు చేస్తుంటే.. ఆయన వల్ల అల్లు అరవింద్ 40 కోట్లు నష్టపోయాడు. బద్రీనాథ్ మూవీ విషయాన్ని అల్లు అరవింద్ స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. అల్లు అర్జున్ హీరోగా వివి వినాయక్ డైరెక్షన్లో వచ్చిన భారీ బ్జడెట్ మూవీ బద్రీనాథ్. అయితే ఈ సినిమాను ముందు అల్లు అరవింద్ రిజెక్ట్ చేశాడంట. కానీ అల్లు అర్జున్ ఇందులోని యాక్షన్ సీన్స్ కోసం పట్టుబట్టి మరి చేశాడు. ఈ సినిమా రిజల్ట్ ఎందుకో తేడా కొడుతుందని ముందు నుంచి అరవింద్ చెబుతూనే ఉన్నాడంట. సినిమాకు బ్జడెట్ అనుకున్న దానికంటే రెండింతలు ఎక్కువైంది. అప్పుడున్న బన్నీ మార్కెట్ కుమించి బ్జడెట్ అయింది. రిలీజ్ కి ముందు కూడా అరవింద్ కు ఈ సినిమా గురించి తేడాగానే ఉందని అనిపించింది. అనుకున్నట్టు గానే సినిమా డిజాస్టర్ అయింది. బ్జడెట్ భారీగా ఉండడంతో నష్టాలు ఎక్కువగానే వచ్చాయి. ఆ సినిమాకు ఎంత లేదన్న 40 కోట్ల వరకు నష్టాలు వచ్చాయని అల్లు అరవింద్ స్వయంగా తెలిపాడు. ఆ దెబ్బతోనే చాలా రోజులు పెద్ద సినిమాలు నిర్మించలేదని స్పష్టం చేశాడు. తిరిగి కోలుకోవడానికి కొంచెం టైం పట్టిందని.. కెరీర్ లో ఇలాంటి అనుభవాలు కూడా మంచివే అంటూ తెలిపాడు అరవింద్.




# ప్రేమంటే మూవీ నుంచి దోచావే పాట విడుదల

ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ప్రేమంటే'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'దోచావే నన్నే నువ్విలా..' అనే పాటను విడుదల చేశారు. ఈమెలోడీ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించారు.

# త్రివిక్రమ్-వెంకీ కాంబో






నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 9014159785, Mail:thecrimenews123@gmail.com